నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | మార్చి 22, 2025 | www.navatelangana.com

గొర్రెలు మేకలను సజీవ దహనం చేసిన దోషులను శిక్షించాలి

- బాధిత కుటుంబానికి రూ.25లక్షలు పరిహారం ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు రత్నమాల



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలా వరంగల్‌లో 450 మూగజీవాలపై పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఖిలా వరంగల్ ఏరియా కమిటీ కార్యదర్శి పసునూటి వేణు ఆధ్వర్యంలో దోషులను శిక్షించాలని ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల మాట్లాడుతూ ఖిలా వరంగల్ మట్టి కోట తలుపుల బావి ప్రాంతానికి చెందిన దుగ్గిరాల లక్ష్మణ్, దుగ్గిరాల కుమారి పాస్టర్‌ల వారి ఇద్దరి కుమారులకు ఎలాంటి ఉద్యోగం లేకపోవడంతో గత రెండు సంవత్సరాలుగా గొర్రెలు మేకల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. గత ఏడాది 15 గొర్రెలను గుర్తుతెలియని దుండగులు దొంగలించగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గురువారం రాత్రి దాదాపు 8గంటల సమయంలో 450 గొర్రెలు మేకలపై పెట్రోల్ పోసి పాశవికంగా తగలబెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. జిల్లా మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ సత్య శారదలు స్పందించి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ.25 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. జరిగిన దుర్ఘటనపై నిజాలు తేల్చడానికి సీబీఐకి కేసు అప్పగించి మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సీపీఐ(ఎం)పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా ఘటన స్థలానికి వచ్చిన ఏసీపీకి బాధిత కటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరినట్లు రత్నమాల తెలిపారు. ఈకార్యక్రమంలో తూర్పు కోట శాఖ కార్యదర్శి తారగపు వేణు, శివనగర్ శాఖ కార్యదర్శి ఆవుల ఉదయ్, ఏరియా కమిటీ సభ్యులు రాగూర్ భవాని, నలగంటి ఉదయ్, మైదం భాగ్య, రజిత, అంజమ్మ, పాస్టర్ భాస్కర్, పాస్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

- మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి



నవతెలంగాణ-నెక్కొండ

గ్రామ పంచాయతీ ఉద్యోగ ులకు పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల ప్రధాన కార్యదర్శి చలకలపల్లి వీరస్వామి అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు దాదాపు రాష్ట్రంలో ఆరు నెలల నుండి తొమ్మిది నెలల వరకు వేతనాల బకాయి పడ్డాయని, వేతనాల కోసం ధర్నాలు చేస్తే తప్ప గ్రాంట్ ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. పంచాయతీ కార్మికులు వేతనాలు లేక అలమటిస్తున్నారని, ప్రతినిత్యం పనులు చేస్తేనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు జనవరి నుండి ప్రతినెలా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామని ప్రకటించిన మాట నేటికీ అమలు కాకపోవడం దారుణమన్నారు. పంచాయతీ ఉద్యోగ కార్మికుల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు మొత్తం చెల్లించాలని, నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించే విధానాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుకై నిర్ణయం తీసుకోవాలన్నారు. గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కార్మిక వర్గం విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య నరేష్, మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మెరుగు మదార్, జన్ను సూరమ్మ, సింగం ఐమా, సింగం ఉపేంద్ర, కనకం కష్ణ, శ్రీను, చెరుకు ప్రభాకర్, సింగారపు కర్ణాకర్, ఈదునూరి మహేష్, ఈద్ నూరి వెంకటేష్, ప్రవీణ్, జంజాల సబిత తదితరులు పాల్గొన్నారు.

కామరెడ్డి బీసీ డిక్లరేషన్‌కు భిన్నంగా బడ్జెట్ కేటాయింపు

- బీసీల రాజకీయ, ఆర్థికాభివృద్ధికై ఉద్యమాలు



నవతెలంగాణ-నర్సంపేట

బీసీల రాజకీయ, ఆర్థికాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయకుండా అన్యాయం చేస్తుందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మేరు భవన్‌లో కమ్మాల వెంకన్న అధ్యక్షత ననిర్వహించిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడారు. ఎన్నికలకు ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాణిక్ రావు ఠాకూర్ సమక్షంలో కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రకటించారని తెలిపారు. గడిచిన యేడాదిలో బీసీ సంక్షేమానికి ఏమాత్రం ఖర్చు చేయకపోగా ఈవార్షిక బడ్జెట్‌లోనూ కేటాయింపుల్లో ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లతో పాటు ఇతర ఆర్థిక విద్య సామాజిక అంశాలపై హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కుల గణన చేసి 56 శాతం లెక్క తేల్చారని 42శాతం రిజర్వేషన్‌లు ఇవ్వడానికి ఇటీవల అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ అడగడం అభినందనీయమన్నారు. బీసీల ఆర్థిక, సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం ప్రతి యేటా రూ.20 వేల కోట్ల చొప్పున రాబోయే ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు కేటాయిస్తామని డిక్లరేషన్‌లో పేర్కొని ఆచరణలో మాత్రం ఇందుకు విరుద్ధంగా 2024-25 బడ్జెట్‌లో కేవలం రూ.9200 కోట్లు మాత్రమే కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 2025-26 బడ్జెట్‌లో కిందటేడాది ఏరంగానికి ఎంత ఖర్చు చేసారో చెప్పకుండానే కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న కేటాయింపులకు విరుద్ధంగా కిందటి బడ్జెట్‌లో రూ.11200 కోట్లు తక్కువ కేటాయించారన్నారు. ఈ బడ్జెట్‌లో రూ.11405 కోట్లు మాత్రమే కేటాయించి రూ. 8595 కోట్లు కోత విధించిందన్నారు. ఈ కేటాయింపుల్లో నుంచి దాదాపు 90 శాతం నిధులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే సరిపోతుందని మిగతా రంగాలకు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ తీసుకొస్తామని చెప్పి ఆచరణలో ప్రభుత్వం ఊసెత్తకపోవడం శోచనీయమన్నారు. డిక్లరేషన్ అమలుకు ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామన్నారని, ప్రతి మండలంలో నవోదయ విద్యాలయాలతో సమానంగా బీసీలకు ఒక కొత్త గురుకులం, ప్రతి జిల్లాలో ఒక కొత్త డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు.3 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం గల బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పారన్నారు. విద్యా సంవత్సరం ముగిసినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. బీసీ డిక్లరేషన్‌లోని ఇచ్చిన హామీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రభుత్వం అమలుకు కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ మొదటి వారం నుంచి గడపగడపకు బీసీ కార్యచరణ ద్వారా బీసీలను చైతన్యం పరిచి సమీకరించి హక్కుల సాధనకై ఉద్యమం చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య, బర్ల సందీప్, రామగిరి రవికుమార్, కంద వెంకటేశ్వర్లు, పద్మ, కమ్మాల అరుణ, మండల శ్రీలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలి

- డీఆర్వో విజయలక్ష్మికి యూటీఎఫ్ వినతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ప్రభుత్వం గత నవంబర్‌లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో వరంగల్ జిల్లాలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం యూటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్ ప్రసాద్‌రావులు వరంగల్ డీఆర్వో విజయలక్ష్మిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించడంతోపాటు వరంగల్ జిల్లాలో సుమారు 6 నెలలకు పైగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు.

కాజీపేట జంక్షన్‌ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జీఎం

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

సికింద్రాబాద్ డివిజన్‌లోని కరీంనగర్- రామగుండం- వరంగల్-కాజీపేట జంక్షన్‌లను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శుక్రవారం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్‌జైన్, ప్రధాన కార్యాలయం, డివిజన్ నుండి ఇతర సీనియర్ అధికారులు తనిఖీ అంతటా పాల్గొన్నారు. అరుణ్ కుమార్ జైన్ కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో తనిఖీని ప్రారంభించి , ప్రయాణీకుల సౌకర్యాలు, స్టేషన్ పరిసర ప్రాంగణాన్ని ఆయన సమీక్షించారు. ఏబీఎస్ఎస్‌లో భాగంగా రూ.25.89 కోట్ల వ్యయంతో స్టేషన్‌లో కొనసాగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. నిర్మాణ పనులు పురోగతిలోనున్నపుడు అనుసరిస్తున్న భద్రతా విధానాలు, మార్గదర్శకాలను ఆయన పరిశీలించారు. ఇంకా కరీంనగర్ నుండి రామగుండం సెక్షన్ వరకు రియర్ విండో తనిఖీలో సిగ్నల్స్ భద్రతా అంశాలు, ట్రాక్‌ల నిర్వహణను సమీక్షించారు. రామగుండం రైల్వే స్టేషన్‌ను జనరల్ మేనేజర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రయాణీకుల



సౌకర్యాలు, సర్క్యులేటింగ్ ఏరియా, స్టేషన్ మాస్టర్ కార్యాలయం స్టేషన్ రికార్డులను ఆయన పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ. 26.49 కోట్ల వ్యయంతో స్టేషన్‌లో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. తరువాత, జనరల్ మేనేజర్ వరంగల్ రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ప్రయాణీకుల సౌకర్యాలు, వేయిటింగ్ హాల్‌ను సమీక్షించారు. స్టేషన్‌లోని ప్రయాణికులతో కూడా సంభాషించారు. స్టేషన్‌లోని రైల్ కోచ్ రెస్టారెంట్‌ను కూడా ఆయన సందర్శించి, వినియోగదారులతో సంభాషించారు. ఇంకా స్టేషన్‌లో రూ.25.41 కోట్లతో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. నిర్మాణ పనులలో భాగంగా అనుసరిస్తున్న భద్రతా జాగ్రత్తలు, విధానాలను ఆయన పరిశీలించారు. తదనతరం జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సీనియర్ అధికారులతో కలిసి కాజీపేటలో సిబ్బందితో భద్రతా సమావేశాన్ని నిర్వహించారు. జనరల్ మేనేజర్ కాజీపేటలో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, లోకో ఇన్స్‌పెక్టర్లతో సంభాషించి, పనిచేసే పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా మార్గదర్శకాలను పునరుద్ఘాటించారు.

రాజుపేట ఏజెన్సీలో యధేచ్ఛగా తవ్వకాలు..!

- కాసులు కురిపిస్తున్న మట్టి దందా..
- 1/70, పీసా చట్టాల ఉల్లంఘన..
- లక్షలాదిగా రాయల్టీ ఎగనామం..
- రెవెన్యూ అధికారుల ఉదాసీనతా..
- కన్నెత్తి చూడని మైనింగ్ అధికారులు..



నవతెలంగాణ-నర్సంపేట

రాజుపేట ఏజెన్సీ గ్రామ పరిధిలో అక్రమ మట్టి తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నాయి.. ఎలాంటి అనుమతి ఇవ్వడానికి కూడా అవకాశం లేని ఏజెన్సీ గ్రామ పరిధిలో అడుగడుగునా మట్టి తవ్వకాలు చేస్తూ రూ.కోట్లల్లో వ్యాపారం సాగిస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాలతో 1/70 చట్టం, పీసా 1996 చట్టం ఉల్లంఘన చేస్తున్నా అధికారుల్లో పట్టింపు కొరవడింది. ఒబులాపురం గనులను మరిపించే రీతిలో భారీ స్థాయిలో యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నారు. నర్సంపేట పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న రాజుపేట ఏజెన్సీ రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 116, 117లో ఈ తవ్వకాలు చేపడుతున్నారు. గ్రామానికి కొద్ది దూరంలో తవ్వకాలు చేస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఎకరాల విస్తీర్ణంలో 20 అడుగుల లోతులో మట్టి తవ్వకాలు చేసినట్లు కనిపిస్తుంది. ఇదిలా ఉంటే ఏజెన్సీ గ్రామ పరిధిలో ఎలాంటి తవ్వకాలు చేపట్టడం నిషేదం. రెవెన్యూ, ఐటీడీఏ, గ్రామ పంచాయతీ అధికారులు 1/70 చట్టం, పీసా చట్టాలు అమలు చేయాల్సి ఉంది. అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై ఇప్పటి వరకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ఈదందా నిత్యకృత్యంగా మారింది. రాజుపేట గ్రామానికి సమీపంలోని నర్సంపేట పట్టణంలో పలు రకాల కట్టడాలు పెరిగాయి. నిర్మాణాలకు మట్టి అనివార్యంగా అవసరం ఉన్నందున ఒక్కో టిప్పర్‌కు దూరం లెక్కనా రూ.5వేల నుంచి 8వేలు, ట్రాక్టర్‌కు రూ.1500ల చొప్పున విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. సాధారణ ప్రదేశాల్లో మట్టి తవ్వకాలు చేసి అమ్మకాలు చేయడానికి రెవెన్యూ శాఖ నుంచి నోఅబ్జక్షన్ సర్టిఫికేట్, మైనింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. తవ్విన మట్టిపై రాయల్టీ టన్నుకు రూ.20, ఇతర పన్నులు మొత్తంగా రూ.45 చొప్పున మైనింగ్ శాఖకు చాలనా రూపంలో చెల్లించాల్సి ఉంది. ఈ ప్రకారం ఒక్కో టిప్పర్ 16 నుంచి 20 టన్నుల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఒక టిప్పర్‌పై రూ.720 నుంచి 900లు రాయల్టీ, పన్నుల రూపేణ చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు క్వారీ అనుమతులకై ఇతర రుసుం చెల్లించాల్సి ఉంటుంది. మైనింగ్ శాఖ అధికారులు క్వారీని తనిఖీలు చేసి క్యూబిక్ మీటర్ వైశాల్యం చొప్పున రాయల్టీని విధించాల్సి ఉంటుంది. దాదాపు నెల రోజులుగా తవ్వకాలు చేపట్టినా ఈమూడు శాఖల అధికారులు సందర్శించింది లేదు.. చర్యలు తీసుకున్నది లేదని ఏజెన్సీ గ్రామ పరిధిలోని పలువురు వాపోతున్నారు. ఇలా యధేచ్ఛగా ఎలాంటి అనుమతి లేకుండానే చేపడుతున్న మట్టి తవ్వకాలపై అభ్యంతరాలు వెలువడుతున్నాయి. రాజుపేట గ్రామం పక్కనే తవ్వుతున్న ఈక్వారీని తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. క్వారీని నిబంధనల ప్రకారం కొలతలు చేసినట్లయితే లక్షలాదిగా రాయల్టీ, జరిమానా విధించే అవకాశం ఉంది. రెవెన్యూ, పోలీసు అధికారులకు కండ్ల ముందే రోజుకు వందలాది వాహనాలు రోడ్డుపై వెళ్తున్నా పట్టించుకోవడంలో ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మైనింగ్ శాఖ అధికారులు క్వారీలను తనిఖీ చేయించేలా చర్యలు చేపట్టి అక్రమార్కుల నుంచి ఎగనామం పెట్టిన రాయల్టీ, జరిమానాలను వసూళ్ల చేయాలని, అక్రమ మట్టి దందాను అరికట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతాం

రాజుపేట గ్రామం దగ్గర మట్టి తవ్వకాలు చేస్తుండడం తమ దృష్టికి వచ్చింది. గిర్దావర్‌ను పంపించాం. .పంచనామా నివేదిక అనుసరించి మైనింగ్ శాఖ అధికారులకు సమాచారం ఇస్తాం. రెండు శాఖలచే సంయుక్తంగా తనిఖీలు చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని అరికడుతాం..

-రాజేష్, తహసిల్దార్, నర్సంపేట

పదవ తరగతి పరీక్షల కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం వరంగల్ నగరంలోని ప్లాటినం జూబ్లీ పాఠశాల, గీసుగొండ మండలంలోని గీసుగొండ జెడ్పీహెచ్ఎస్, ధర్మారం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదు పాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, క్యాలిక్‌లేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తదుపరి తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్‌తో చేయాలన్నారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. మొదటి రోజు నిర్వహించిన పదవతరగతి పరీక్షకు 9238 మంది విద్యార్థులకు గాను 9223 మంది. 99.8 శాతంతో హాజరు,15 మంది గైర్హాజరయ్యారని జిల్లా విద్య శాఖ అధికారి పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ అరుణ, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వర్ధన్నపేట

క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాసం వద్ద మైనారిటీ జిల్లా నాయకులు మహమ్మద్ చోటు బాయ్ రూపొందించిన రంజాన్ పోస్టర్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉండి ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. అల్లా ప్రబోధించినట్టుగా మన చోటు బాయ్ కూడా అత్యంత ధాతృత్వంతో సమృదయ అనే అనాథ వృద్ధాశ్రమం నడపడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో దానధర్మాలు చేస్తూ ఎంతో విశ్వాసం నమ్మకంతో ఉండే సహృదయ వద్ధాశ్రమం నిర్వాహకులు, మహమ్మద్ చోటు బాయ్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ కొత్తపల్లి,మాజీ సర్పంచ్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్



వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూళ్ల రవి, కాజీపేట మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ప్రతి భానుప్రసాద్, జిల్లా నాయకులు నాంపెల్లి యాదగిరి, మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్, కక్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ రషీద్‌లు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులను సన్మానించిన విమల్ సీడ్స్ మేనేజర్



నవతెలంగాణ-నల్లబెల్లి


మండల కేంద్రంలో విమల్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటపై రైతు ప్రదర్శన క్షేత్రాన్ని శుక్రవారం వేల్పుల రవి, కృష్ణమూర్తి పంట చేనులో శుక్రవారం నిర్వహించి మొక్కజొన్న రైతులను విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మిరెడ్డి రాజేందర్‌రెడ్డి, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస ఫర్టిలైజర్ యజమాని శ్రీనివాస్, కంపెనీ ప్రతినిధులు సన్మానించారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ విమల్ సీడ్స్ హైబ్రిడ్ మొక్కజొన్న రకాలైటువంటి విమల్ జాకీ, విమల్ 668 రైతులు పండించడం ద్వారా అధిక దిగుబడులు పొందుతారన్నారు. ఈరకం మొక్కజొన్న ఎండు తెగులును తట్టుకొని, వడగళ్ల వానకు అడ్డం పడకుండా ఉంటుందన్నారు. రైతు వేల్పుల రవి మాట్లాడుతూ విమల్ సీడ్స్ జాకీ హైబ్రిడ్ రకాన్ని పెట్టడం ద్వారా పంట చాలా బాగా వచ్చిందని, సన్నటి బెండు ఎక్కువ గింజలతో ఎకరాకు 4 నుండి 50 గుంటల దిగుబడి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నవత అగ్రో కెమికల్ వరంగల్ యజమానులు నరేంద్ర కుమార్, మహంత్, స్థానిక బాలాజీ సీడ్స్ యజమాని భిక్షపతి, కంపెనీ ప్రతినిధులు నాగరాజు, రాజు, జన్ను భిక్షపతి వినయ్ అధిక సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఎంపీ రవిచంద్రకు రాష్ట్రపతి ముర్ము ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కేఆర్‌సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు తదితర ఎంపీలతో కలిసి రాష్ట్రపతి భవన్ లో శుక్రవారం ఉదయం అల్పాహారం తీసుకున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న సందర్భంగా ఆనవాయితీ ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభల సభ్యులను ఆహ్వానించి అల్పాహార విందునిచ్చారని. ఈసందర్భంగా ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు సురేష్ రెడ్డి, దామోదర్ రావులతో పాటు రాష్ట్రపతి ముర్మును కలిశామని ఎంపీ తెలిపారు.





బొగ్గు లారీ.. డస్ట్ లారీ ఢీ..

- డ్రైవర్, మరో వ్యక్తికి గాయాలు
- వెంటనే స్పందించిన పోలీసులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై లారీలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ వద్ద ఆగి ఉన్న బొగ్గు లారీని వరంగల్ నుంచి ఖమ్మం వెళుతున్న డస్ట్ లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో డ్రైవర్, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే స్పందించి జేసీబీ సాయంతో లారీని పక్కకు తప్పించి గాయాల పాలైన వారిని హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు పోలీసులు రెండు నెలలుగా ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. అక్రమ ఇసుక రవాణా అరికట్టడానికి 24 గంటలు పోలీస్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున చెక్ పోస్ట్ వద్దకు స్థానిక ఎస్సై చందర్, పోలీసు సిబ్బంది ఉండగానే ఖమ్మం వైపు వెళుతున్న డస్ట్ లారీ ఆగి ఉన్న బొగ్గు లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇరువురికి గాయాలైనట్లు వర్ధన్నపేట ఎస్సై చందర్ తెలిపారు. ఇదిలా ఉండగా పోలీసులు రోడ్డు పక్కనే ఉండడంతో లారీ వెంటనే ఆపై ప్రయత్నం చేయగా మరో లారీని ఢీ కొట్టిందని సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కావాలని తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదని వర్ధన్నపేట ఎస్సై చందర్ తెలిపారు. పోలీసులు సంఘటన జరిగే ప్రాంతం వద్ద ఉండడం వల్లే హుటాహుటిన స్పందించి ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడమని ఎస్సై చందర్ తెలిపారు.

పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

నవతెలంగాణ-పర్వతగిరి

పదవ తరగతి పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మండల కేంద్రం లోని జెడ్పీఎస్ఎస్, సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక పాఠశాల, మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రాలలో తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యా శాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. జెడ్పీఎస్ఎస్ సెంటర్‌లో హాజరు కావాల్సిన విద్యార్థుల సంఖ్య మొత్తం 200 కాగా హాజరైన విద్యార్థుల సంఖ్య198, గైర్హాజరైన విద్యార్థుల సంఖ్య2, అలాగే మోడల్ స్కూల్ సెంటర్‌కు హాజరు కావాల్సిన విద్యార్థుల సంఖ్య 179, హాజరైన విద్యార్థుల సంఖ్య179, అలాగే సోషల్ వెల్ఫేర్ సెంటర్‌లో హాజరు కావాల్సిన విద్యార్థుల సంఖ్య157 హాజరైన విద్యార్థుల సంఖ్య157 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ కె.శ్రీనివాస్, జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

సీఐటీయూ నాయకుడు అరెస్ట్..



నవతెలంగాణ-వరంగల్

సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముందస్తుగా శుక్రవారం తెల్లవారు జామున సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామిని తన ఇంటి వద్ద పోలీసులు అరెస్టు చేసి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా రామస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కార్మికులకు నెరవేర్చకుండా నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. అరెస్టులతో ఉద్యమాలు ఆగవని ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

కేయూ మహాసభలను విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ 52వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం యూనివర్సిటీలోని మానవీయశాస్త్ర భవనంలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24న సోమవారం యూనివర్సిటీలోని గణితశాస్త్ర విభాగం డిపార్ట్మెంట్‌లోని సెమినార్ హాల్లో యూనివర్సి టీ మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభ లో భవిష్యత్ కర్తవ్యాలను ఎజెండాను తీసుకొని యూనివర్సిటీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు ముందుకు వెళతామన్నారు. ఈ మహాసభకు మేధావులు, విద్యార్థులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, అనిల్ నరేష్, కన్నారావు, అఖిల్, వేణు, పృథ్వీ, శరత్, రాకేష్, సాయికుమార్, రాజ్‌కుమార్, అభిషేక్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-పరకాల

పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొదటి లాంగ్వేజ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ సంపతి రమాదేవి తెలిపారు. పరకాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌స్కూల్ ఆత్మకూరు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మల్లక్కపేట ఈ మూడు ఎగ్జామినేషన్ సెంటర్లలో 550 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 100శాతం హాజరు నమోదైనట్లు ఎంఇఓ తెలిపారు.

కారుణ్య హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ హంటర్ రోడ్‌లో ని కారుణ్య హైస్కూల్లో ఫుడ్‌ఫెస్టివల్ 2025 ఘనంగా నిర్వహించినట్లు ప్రి న్సిపాల్ అనిల్ తెలిపారు. 1వ తర గతి నుండి 10వ తరగతి వరకు వి ద్యార్థులు చురుకుగా పాల్గొని, స్వయంగా తయారు చేసిన వివిధ వంటకా లను ప్రదర్శించారు. యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకా రంతో ఈ ఫుడ్ ఫెస్ట్ విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

క్రైమ్ డీసీపీని కలిసిన సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో క్రైం డీసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బెదరకోట జనార్ధన్ కలిసి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి కమిషనరేట్ కార్యాలయంలో కలిసిపూల బొకె అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

మొక్కలతోనే మానవ మనుగడ

నవతెలంగాణ-నడికూడ

మొక్కలతోనే మానవ మనుడగ సాధ్యమని హెచ్ఎం అచ్చ సుదర్శన్ అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే హెచ్ఎం అచ్చ సుదర్శన్ చెట్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులచేత నాటకీకరణ చేయించడం అందరినీ ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు కంచరాజు కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నయీంనగర్



హనుమకొండ, వరంగల్ జిల్లా కోర్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో హనుమకొండ జిల్లా న్యాయమూర్తి సిహెచ్. రమేష్‌బాబు, మెడికవర్ డాక్టర్లు గిరీష్‌లోయ, షఫీ, హ్నఉమకొండ, వరంగల్ బార్ అసోసియషన్ సభ్యులు, మెడికవర్ మేనేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ట్వినింగ్ ఆఫ్ ద స్కూల్స్ కార్యక్రమం

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ట్వినింగ్ ఆఫ్ ద స్కూల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నడికూడ మండలంలోని పీఎస్‌లు, చౌటపర్తి, ముస్త్యాలపల్లి, పులిగిల్ల, నర్సక్కపల్లి యుపిఎస్‌ల విద్యార్థులు, ఉపాధ్యాయులు నడికూడ జెడ్పీహెచ్ఎస్‌లోని మౌలికసదుపాయాలు వసతులను విద్యార్థులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'హలోబీసీ ఛలోఢిల్లీ'ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

'హలోబీసీ ఛలోఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు శుక్రవారం ఆయన హన్మకొండలోని బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, కాసగాని అశోక్ గౌడ్, అరగంటి నాగరాజ్, మాదం పద్మజా దేవి, తమ్మెల శోభారాణి, మాడిశెట్టి అరుంధతి, సులోచన, ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

కుడా చైర్మన్‌ను కలిసిన పైడిపల్లి రైతులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పరిధిలో ఉన్నటువంటి పైడిపల్లి గ్రామ రైతులు శుక్రవారం హనుమకొండలో చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఛాంబర్‌లో కలిసి వారి గ్రామానికి చెందిన 10ఎకరాల వ్యావసాయ పట్టా భూమిని అభివృద్ధి కోసం కుడాకి అప్పగించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లా డుతూ మా గ్రామం ఆర్థికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఆకాం క్షతో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కి భూమిని ఇస్తున్నామని.. ఇవ్వటం వల్ల మా భూములకు రక్షణతో పాటు మంచి మార్కెట్ విలువ వస్తుందని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ గతంలో వరంగల్‌లోని ఓ-సీటీని అభివృద్ధి చేశామని మడిపెల్లి 'మాసిటీ' పేరుతో నిర్వహించిన ప్లాట్ల వేలంకు మంచి స్పందన వచ్చిందని.. ఇది చూసి ఉనికిచర్ల ఔటర్‌రింగ్ రోడ్డుకు సమీపంలోని రైతులు వారి సమ్మతితో ఇచ్చిన భూములతో 'యునిసిటీ' పేరుతో లేఅవుట్ లను అభివృద్ధి చేశామని అన్నారు. ప్రైవేట్ వ్యక్తుల నుంచి భూములు కొనుగోలు చేసి ఇబ్బందులు పడుతున్న ప్రస్తుత కాలంలో ప్రభుత్వం డెవలప్ చేస్తున్న వెంచర్లపై ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారని.. 'కుడా' చేపట్టిన వెంచర్లలో ప్లాటు కొనుగోలు చేస్తే అన్ని రకా లుగా భరోసా ఉంటుందని ఎక్కువ మంది ఇటువైపు మొగ్గుచూపుతున్నారని ఈ సందర్భంగా తెలియచేశారు.

మా పరిధిలో ఉన్నటువంటి ఏ గ్రామాల భూ యజమానులైనా సరే వారి సమ్మతితో భూములను మాకు అప్పగిస్తే వారికి ఎటువంటి శ్రమ లేకుండా ప్రధాన, అంతర్గత రహదారుల నిర్మాణంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పైప్ లైన్, విద్యుత్, పార్కు సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చేసి, మీకు మంచి ఆదాయాన్ని పెంపొందిస్తామని తెలియచేశారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

నవతెలంగాణ-దామెర

మొదటిరోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ రాజేష్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో తెలుగు పేపర్ పరీక్షలో 223 మంది విద్యార్థులకు అందరు విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

టీఎంకేఎంకేఎస్ 2025 డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



శుక్రవారం హనంకొండ జిల్లా ములుగు రోడ్డు సమీపంలో మత్స్య సంక్షేమశాఖ జిల్లాకార్యాలయంలో ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ సాల్మాన్, ఫీల్డ్‌ఆఫీసర్ శివరాజ్‌లు తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మికసంఘం (టీఎంకెఎంకెఎస్) డైరీ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా డిఎఫ్ఓ సాల్మాన్ మాట్లాడుతూ మత్స్యకారులు అనేక కష్టాలకోర్చి సమాజానికి మంచి పౌష్టికమైన ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం వారికి అందాల్సిన పథకాలను ఎలాంటి జాప్యం లేకుండా అందిస్తామన్నారు. దేశంలో మత్స్య సంపదను ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ప్రముఖంగా ఉదన్నారు. రాష్ట్రంలో మత్స్యవృత్తిని, మత్స్య సంపదను పెంచేందుకు కృషిచేస్తున్నామన్నారు. మత్స్య కారుల సమస్యలపై పరిష్కారాన్ని కోరుతూ నిత్యం పోరాడుతున్న టిఎంకెఎంకెఎస్ అభినందించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం టిఎంకెఎంకెఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల రవి, మాటూరి సమ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నీలం భాను, చందర్ తదితరులు పాల్గొన్నారు.

సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ

- రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



దేశంలోని విభిన్న జాతులు, కులాలు, మతాలు, బహుళ సంస్కృతి, సాంప్రదాయాలతో కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ కేవలం సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు ద్వారానే సాధ్యమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు, ప్రజాస్వామ్యం' అనే అంశంపై జాతీయ సెమినార్ రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ జి.హరగోపాల్ కీలకోపన్యాసం చేసి మాట్లాడుతూ నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకువచ్చి సమాజాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే రాజకీయ పార్టీల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. చైతన్యయుతమైన ప్రజలు లేకపోతే ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. నేటి రాజకీయ పార్టీలు కార్పొరేట్ శక్తుల ధన ప్రలోభాలకు లోనై ఓటర్లను ప్రభావితం చేయటం ప్రజాస్వామ్య ఉనికికి ప్రమాదకరమన్నారు. ఒకేదేశం-ఒకే ఎన్నిక భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారతీయ సమాజానికి నష్టకరమన్నారు. రాజకీయ పార్టీల మేనిఫెస్టోలు ఓటర్లను ఆకర్షించడానికి ఉపయోగపడుతున్నప్పటికి వాటి అమలులో మాత్రం చిత్తశుద్ధి లోపిస్తోదన్నారు.1960 దశకం చివరి నుండి దేశంలో ప్రభుత్వాల ఏర్పాటులో ప్రాంతీయ పార్టీల ప్రభావం పెరిగిందన్నారు. 1991 నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు, గ్లోబలైజేషన్ ప్రభావాలతో సమాజంలో మానవీయ సంబంధాలు కనుమరుగై, మార్కెట్ సంబంధాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేటితరం విద్యార్థులు సమాజ అభివృద్ధి బాధ్యతను, ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను పెంపొందించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లిగుల్బర్గా యూనివర్సిటీ యాక్టింగ్ విసి ప్రొఫెసర్ జి.శ్రీరాములు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని, ప్రజల అవసరాల కనుగుణమైన పాలనా అందిస్తేనే ప్రాంతీయ ప్రభుత్వాలకు, సంకీర్ణ ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్ వి.రామచంద్రం కేయూ రిజిస్టర్ అతిథులుగా ప్రొఫెసర్ టి.మనోహర్, కేయూ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జోష్‌జార్జ్ ముంబై యూనివర్సిటీ, డాక్టర్ జి.కృష్ణయ్య బిఓఎస్ రాజనీతిశాస్త్ర విభాగం ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సంజీవ్ ,డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ విజయ్, డాక్టర్ భాగ్యమ్మ, దామోదర్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు ప్రభుత్వ బ్యాంకుల సహకారంతో రుణ విముక్తులు కావాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే



నవతెలంగాణ-నయీంనగర్

జిల్లాలోని రైతాంగం పంటలసాగుకు, ప్రైవేట్ వ్యక్తుల వత్తిడిని నుండి విముక్తులు కావడానికి ప్రభుత్వ బ్యాంకు అధికారుల సహకారం పొందాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే అన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు , హనుమకొండ జిల్లా వ్యవసాయశాఖ వారు సంయుక్తంగా ఋణ మార్పిడి - అవగాహన పై హనుమకొండ న్యాయ సేవాసదనంలో సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో క్షమాదేశ్‌పాండే, ఎం.సాయికుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నుంచి తీసుకున్న రుణభారం తగ్గాలంటే బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని లబ్ధి పొందాలని సూచించారు. రైతులు తమ ప్రైవేట్ అప్పుల గురించి బ్యాంకులకు సమాచారం ఇవ్వాలని, తద్వారా వారి ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు ఇస్తారన్నారు.

దీంతో పాత ప్రైవేట్ అప్పుల ను పూర్తిగా తీర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పును తక్కువ వడ్డీతో సులభ వాయిదాల్లో చెల్లించాలని పేర్కొన్నారు.రైతులకు మేలు చేయడానికే బ్యాంకులు ప్రవేశపెట్టిన డెబ్ట్ స్వాపింగ్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు, రైతుసంఘాల నాయకుల సందేహాలకు, వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు తగిన సూచనలు అందించారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా వ్యవసాయశాఖ అధికారి రవీందర్ సింగ్, లీడ్ బ్యాంక్‌మేనేజర్ ఎం.శ్రీనివాస్, బ్యాంకు అధికారులు, వేర్వేరు రైతుసంఘాల అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

నవతెలంగాణ-నయీంనగర్



కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు (ఎన్‌హెచ్ఎం) బడ్జెట్ ను పెంచి ఆశావర్కర్లను మూడవ తరగతి ప్ర భుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశ కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో హసన్‌పర్తి పీహెచ్‌సీ ముందు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఆశా యూనియన్ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హసన్‌పర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు అరగంటపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కు కేంద్ర బడ్జెట్‌లో నిధులను తగ్గించారని దానిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆశా వర్కర్లు గ్రామీణ స్థాయిలో పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వారికి కనీసవేతనం రూ.26 వేల ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. వారికి ప్రభుత్వం ప్రయాణ ఖర్చులను అందించాలని అందుకోసం ద్విచక్ర వాహనాలను అందించాలని, ప్రజలకు నాణ్యమైన మందులు ఇవ్వాలని అన్నారు. ఆశా కార్యకర్తలకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం ఇచ్చి ఉద్యోగ భద్రతను కల్పించాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పుల్లా అశోక్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.రాజేశ్వరి, డి.నవమణి, శోభ, వి.శైలజ, సరిత, ఎస్.రజిత, విజయకుమారి, బొక్క సునీతలతోపాటు ఆశాలు పాల్గొన్నారు.

అనుమతి లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

నవతెలంగాణ-నయీంనగర్



ప్రభుత్వ అనుమతి లేకుండానే ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్‌చేశారు. హనుమకొండ రాంనగర్‌లో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు రాకముందే, హోర్డింగ్స్, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న మెరీడియన్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఆ స్కూల్ విద్యాశాఖ అధికారుల నోటీసులోనే లేదని, కనీసం అనుమతికి దరఖాస్తు చేసుకోలేదని మండల, జిల్లా విద్యాశాఖ అధికారులకు ప్రజా సంఘాల నాయకులు ఫోన్ చేసినప్పుడు తెలియపరుస్తున్నారని, అయినప్పటికీ ముందస్తు అడ్మిషన్లు చేయడం భవనాన్ని ఏర్పాటు చేసుకొని అందులో కనీసం నిబంధనలు లేనటువంటి దాంట్లో స్కూలు బోర్డు పెట్టి ప్రచారం నిర్వహిస్తుంటే విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అక్షరాలు నేర్పేందుకే లక్షల రూపాయల ఫీజు చెప్తున్నారని, అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను అందిస్తామని మోసం చేస్తున్నారని, అనుమతిలేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి, లక్షలాది రూపాయల ఫీజులు కట్టి మోసపోవద్దని తిరుపతి విజ్ఞప్తి చేశారు. హనుమకొండ నగరంలో, ఆరేపల్లిలోపాఠశాల భవనం నిర్మాణం కాకముందే అనుమతులు ఇచ్చారని, యధేచ్ఛగా అనుమతి లేకుండానే ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తూ, హనుమకొండ రాంనగర్ లో పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేసిన దాన్ని వెంటనే విద్యా శాఖ అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

'పింగిళి' కళాశాలలో సైన్స్ సెమినార్

నవతెలంగాణ-నయీంనగర్



సుస్థిర భవిష్యత్తు, ప్రపంచ నాయకత్వ దిశగా సైన్స్, ఆవిష్కరణలకు యువతకు ప్రేరణ కలిగించడం అనే అంశంపై పింగిలి మహిళా కళాశాల రసాయన శాస్త్ర విభాగం , తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (టాస్) సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి .చంద్రమౌళి అధ్యక్షత సెమినార్ నిర్వహించారు. సెమినార్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన టాస్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సంజీవరెడ్డి సైన్స్ అండ్ టెక్నాలజీ పరిశోధనలో మన భారత దేశస్థానం, విద్యార్థులు పరిశోధనలకు ఎంచుకోవాల్సిన అంశాలపై ప్రసంగించారు. టాస్ జోనల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి సైన్స్ ఫర్ సొసైటీ అనే అంశంపై ప్రసంగించారు. టాస్ హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ బి. రామరాజు బయోరిఫైనరీలు, సుస్థిర అభివద్ధి కొరకు వ్యర్థాల నుండి సంపద సష్టించడం అనే అంశంపై ప్రసంగించారు .టాస్ ట్రెజరర్ ప్రొఫెసర్ ఎస్ఎం రెడ్డి గ్లోబల్ చాలెంజెస్ సైన్స్, ఆవిష్కరణలలో యువత పాత్ర అనే అంశంపై ప్రసంగించారు. ఉపన్యాస వ్యాసరచన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ డాక్టర్ అరుణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ సురేష్‌బాబు, రసాయన శాస్త్రం అధ్యాపకులు డాక్టర్ ప్రశాంతి, ఉదయశ్రీ, బాలరాజు, జ్యోతి ఇతర అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌ని పరిశీలించిన ఎస్ఐ

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలోని అంగన్వాడీ పాఠశాలను దామెర ఎస్సై కొంకా అశోక్ శుక్రవారం పరిశీలించారు. అంగన్వాడి చిన్నారులు మధ్యాహ్న భోజనం చేస్తుండగా వారి యొక్క మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీచర్లు విద్యార్థులకు బోధిస్తున్న ఆటపాటలతో బొమ్మల ద్వారా అందిస్తున్న విద్యను ఎస్ఐకి వివరించారు. దీనితో ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.



అప్పారి వెంకటస్వామి జీవితం ఆదర్శప్రాయం

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్

నవతెలంగాణ-సుబేదారి



యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి జీవితం నేటి ఉపాధ్యాయులకు ఎంతో ఆదర్శనీయమని టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ అన్నారు. అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అన్ని సంఘాలను ఐక్యంచేసి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం అనేక ఐక్య ఉద్యమాలు నిర్మించారని, ఉపాధ్యాయుల ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం సాధనకు, రీగ్రూప్‌స్కేల్స్ సాధనలో వెంకటస్వామి కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కిరణ్‌కుమార్, హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవీందర్‌రాజు, పెండెం రాజు, తాటికాయలకుమార్,సి.సుజన్ ప్రసాద్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు రాజారాం, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్ ,గుండు కర్ణాకర్, బి.వెంకటేశ్వరరావు, టి.కిషోర్, రమేష్, నరసింహారావు ,డి రవీందర్, జిల్లా ఆడిట్‌కమిటీ కన్వీనర్ జి.భాస్కరరావు, ఆడిట్ కమిటీ సభ్యులు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో టీజీఎన్‌పీడిసీఎల్‌కు 5వ స్థానం

నవతెలంగాణ-నక్కలగుట్ట

కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన కన్స్యూమర్ సర్వీసింగ్ రేటింగ్ ఆఫ్ డిస్కమ్స్ లో(సీఎస్ఆర్‌డి) నివేదిక 2023-24లో టీజీఎన్‌పీడీసీఎల్‌కు జాతీయ స్థాయిలో 'ఏ' రేటింగ్‌తో 5వ ర్యాంక్ దక్కించుకుంది. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ వినియోదారులకు అందించే మెరుగైన సేవలో భాగంగా త్వరిత గతిన సర్వీసుల మంజూరు, ఇతర సేవలు, మీటరింగ్, బిల్లింగ్ ప్రక్రియ వేగవంతం , ఫిర్యాదుల పరిష్కారంలో జవాబుదారీతనం , కార్యాచరణలో ముందుడటం వలన 5వ ర్యాంక్ కైవసం చేసుకున్నామని తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పల్లె రామన్న

నవతెలంగాణ-నడికూడ



చాలీచాలని వేతనాలతో గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పల్లె రామన్న డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కానికై ఈనెల 25న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి వెళుతున్నట్లు ఎంపీఓకి వినతి పత్రం అందించారు. ప్రభుత్వం నుండి 3నెలల జీతాలు రావడం లేదు, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ సెక్రెటరీగా గుర్తింపు ఇవ్వాలని, విభాగాల వారిగా జీతాలు చెల్లించాలనే అంశాలపైరాజధానిలో సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్‌లు మామిండ్ల రమేష్, శ్రీరామోజు శంకర్, ఏ వినయ్ కుమార్, మోరె నాగరాజు, వర్ష భాస్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అదనపు రుణాలు మంజూరు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రైతులు తీసుకున్న రుణాలకు అదనంగా పంట రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు అన్నారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రైవేట్ అప్పుల బాధతో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే వారి బ్యాంకులలో అప్పు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికల కిషన్‌రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, రైతులు తిరుపతి, రాజు, బాబురావు, సీఫా కో-ఆర్డినేటర్ తోకలఆదిరెడ్డి, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ మేనేజర్ శ్రీధర్, డీపీఓ రవికుమార్, రైతులు వంకే రాజు, నాగూర్లవాజీరు, రాజీరుసురావు,బాపూరావు, కోడెపాక సారయ్య, పాల్గొన్నారు.

ఇంటి వద్దకే భద్రాదిరాముల వారి తలంబ్రాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు శుభవార్త భద్రాచలంలో ఏప్రిల్ 6న జరగబోవు శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని భద్రాచలం వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం టీజీఆర్‌టీసీ, టిజిఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే పంపించే ఏర్పాటు చేస్తున్నామని డి.విజయభాను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ ఆర్ఎం కార్యాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ పోస్టర్లను ఆవిష్కరించి స్వామివారి తలంబ్రాల ఒక్కొక్క ప్యాకెట్ కు అయ్యే ఖర్చు రూ.151/- ఆన్‌లైన్ బుకింగ్ కొరకై http://tgsrtclogistics.co.in సంప్రదించాలన్నారు. తలంబ్రాల బుకింగ్ కొరకై భక్తులు సంప్రదించవలసిన వివిధ జిల్లాల డిపోల ఫోన్ నెంబర్ల వివరాలు వరంగల్-1డిపో 9154298759, వరంగల్-2 9154298763, హనుమకొండ 915429876, జనగామ 9154298762, పరకాల 9154298764, నర్సంపేట 9154298768, తొర్రూర్9154298764, భూపాలపల్లి 9154298764, వరంగల్ రీజియన్ 9154298758 నెంబర్లను సంప్రదించాలన్నారు.

మాదిగలు వర్గీకరణతో ప్రగతి సాధించాలి

- టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

నవతెలంగాణ-ఐనవోలు



ఎస్సీ వర్గీకరణతో మాదిగలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రగతి సాధించినపుడే 30 ఏళ్ల ఉద్యమానికి పోరాటానికి సార్థకత అని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనకు మండలం ఇంచార్జి బరిగెలఏలియా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా రాష్ట్ర సహకార బ్యాంకుల చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మాజీ ఎంపీపీ మధుమతి, ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల నారాయణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమ ఆద్యుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ పోరాటం అన్ని సామాజికవర్గాలకు ఆదర్శనీయమన్నారు. మాదిగ బిడ్డలకు కాంగ్రెస్‌పార్టీ అండదండలు ఎప్పుడు ఉంటాయని, మంద కృష్ణమాదిగ ఎమ్మార్పీఎస్ ద్వారా ఏ పోరాటానికి పిలుపునిచ్చినా మాదిగ జాతికి నేనుఅండగా ఉంటానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా రవీందర్‌రావుకు ఎమ్మార్పీఎస్ తరఫునబొక్కల నారాయణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కట్కూరి రమేష్ మాదిగ, విహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు సింగారపు స్వామిమాదిగ, మరుపాటి దేవదాస్‌మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు ఈశ్రం బాబు మాదిగ, సింగారపు చంద్రమౌళి, బర్రెల ఆరోగ్యం, బర్ల బాబు, బొక్కల అనిల్, ఇల్లందుల కొమురయ్య, గబ్బెట ఎల్లయ్య, కట్కూర్ విష్ణు, ఆకులపెల్లి మహేష్ , యాదగిరి, ఆకులపల్లి సాగర్, ఆరూరి అశోక్, ముంజ చేరాలు, గట్టయ్య , కట్కూర్ కుమార్, సింగారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లల దాహార్తి కోసం చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని కొత్తపేట గ్రామ అంగన్‌వాడీ సెంటర్ పిల్లలు, తల్లుల దాహార్తి కోసం అంగన్వాడీ టీచర్ ఉమాదేవి చలివేంద్రం ఏర్పాటు చేసింది. శుక్రవారం సూపర్వైజర్ జయప్రద హాజరై చలివేంద్రం ప్రారంభించి మాట్లాడారు. పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పరిశుభ్రమైన చల్లటి మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు మౌనిక, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడుగుంత పనులు ప్రారంభం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయలో నూతనంగా ఇంకుడు గుంత కోసం శుక్రవారం అధికారులతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ దేవరాజు, ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రఘు, అధికారులు, గ్రంథాలయ సంస్థ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బొచ్చు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



నవతెలంగాణ - ములుగు

10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రంను ఆకస్మి కంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌక ర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలు పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నా రు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీ క్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్ వజ తిరుపతి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ యాద నాగరఘూన్సీకి సూచించారు.

10వ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాల ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్‌ను వాహనంలో ఉంచి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంత ప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాసులు, పరీక్షా కేంద్రాల సిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనాలు ప్రకటించాలి



- సీఐటీయు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

నవతెలంగాణ - ములుగు

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఆశావర్కర్లకు కనీస వేతనం నిర్ణయించాలని, జాతీయ ఆరోగ్య పథకాన్ని రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశా వర్కర్స్ ఆలిండియా ఫెడరేషన్ పిలుపుమేరకు దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ములుగు డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం డీఎంహెచ్ఓ కార్యాలయ అధికారి విజయభాస్కర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆశా వర్కర్లకు స్థిరమైన ప్రోత్సాహాలపై షరతులు ఎత్తివేసి కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని అన్నారు. సామాజిక భద్రతా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మార్చి 11న ఆరోగ్యశాఖ మంత్రి ఆశా కార్మికుల ప్రోత్సాహాలు పెంచుతున్నట్లు పార్లమెంట్‌లో ప్రకటించారని, కానీ, ఈ ప్రోత్సాహాలు ఎంత పెంచుతున్నారు, ఎప్పుడు నుంచి అమలు చేస్తారనే విషయంలో స్పష్టతనివ్వలేదన్నారు. వివిధ పార్లమెంటరీ కమిటీలు, జాతీయ మానవ హక్కుల కమిషన్ , 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కూడా కనీస వేతనం చెల్లించాలని సిఫారసు చేసినా పట్టించుకోవట్లేదన్నారు. ఆశ వర్కర్లను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎన్‌హెచ్ఎం స్కీమ్‌కు అధిక నిధులు కేటాయించాలని, సామాజిక భద్రత పథకాలు ఆశాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ నీలాదేవి, రజిత, సుధా, అనిత, ఛాయాదేవి, రమాదేవి, సంధ్య, కవిత, మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు పెరిగిన కౌలు !

- -ఎకరం భూమికి రూ.10 వేలకుపైనే...
- - పత్తి సాగులో లాభాలే కారణం



నవతెలంగాణ-మల్హర్‌రావు

కౌలు భూములకు గత ఏడాది కంటే ఈ ఏడాది డిమాండ్ భారీగా పెరిగింది. అందుకు ప్రధాన కారణం ఈ ఏడాది పత్తి పంటకు అధిక ధర పలకడంతోపాటు అధిక దిగుబడి రావడమే. గత ఏడాది అడపాదడపా వర్షాలు కురిసి పంటల దిగుబడి బాగానే వచ్చింది. దానికి తోడు పత్తి ధర కూడా బాగానే ఉండడంతో రైతులకు ఆదాయం సమకూరింది. రాబోయే సీజన్లో కూడా అదే స్థాయిలో ఉంటుందని భావిస్తున్న కౌలు రైతులు గతంలో కంటే అధిక విస్తీర?ంలో పత్తి పంట సాగు చేయాలని భావిస్తున్నారు.కౌలు భూములకు పోటీ పెరగడంతో రైతులు ధరలను పెంచుతున్నారు. కౌలు భూములు తీసుకుని పంటలు సాగు చేసేవారి సంఖ్య అధికమవడంతో ఈ ఏడాది ఎకరం కౌలు రూ.10 వేలకు పైగా పలుకుతోంది. గతంలో ఏ కౌలు రైతు అయినా ఎకరానికి రూ.5వేల నుంచి రూ.8 వేలకుపైగా ఇచ్చి భూమి కౌలుకు తీసుకునే వారు. ఈ కానీ ఈ ఏడాది పోటీ పెరగడంతో రూ.10 వేల నుంచి రూ. 12 వేల వరకు ఇచ్చి తీసుకుంటున్నారు.

మండల పరిధిలోని తాడిచెర్ల, మల్లారం, పెద్ద తూండ్ల, కిషన్‌రావుపల్లి, గాదంపల్లి, కొయ్యూర్, రుద్రా రం, నాచారంతోపాటు అన్ని గ్రామాల్లో 20 వేల ఎకరాల సాగు భూమి ఉంది. అందులో అధికంగా పత్తి,మిర్చి,వరి సాగు చేస్తున్నారు. ఇందుకు ఎకరాకు రూ 8 నుంచి రూ. 10 వేలు చెబుతున్నారు.పదేళ్లుగా భూమి కౌలుకు తీసు కుని పత్తి పంట సాగు చేస్తున్నా. మొదట ఎకరానికి కౌ లు రూ.5 వేలు ఇచ్చి సాగు చేశాను. ఏడాది క్రితం రూ. 8వేలకు ఇచ్చారు. కానీ ఈ ఏడాది ఏకంగా ఎకరం రూ.10వేల నుంచి రూ.12వేలు చెబుతున్నారు. అంత కౌలు ధర ఇవ్వకపోతే వేరేవారికి ఇస్తాం అంటున్నారు. దాదాపు 5 వేలఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నారు. 7,898 ఎక రాల్లో వరి పంట సాగు చేస్తుండగా, మరో 4,578 ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు. ఈ ఏడాది పత్తి సాగు చేసిన రైతులకు గిట్టుబాటు కావడంతో ప్రతిఒక్కరూ పత్తి పంట సాగుచేసేందుకు మొగ్గు చూపుతున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది దాదాపు 10వేల ఎకరాలకు పైగా పత్తి పంట విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని రైతులు, వ్యవసాయ సిబ్బంది భావిస్తున్నారు.

పోటీ పడుతున్నారు

గతంలో భూమి కౌలుకు తీసుకునేందుకు ఒకరిద్దరు మాత్రమే వచ్చేవారు. ఈ ఏడాది మాత్రం దాదాపు 10 మందికి పైగా అడిగారు. నేను ధర ఎక్కువ చెప్పకపోయినా వాళ్లే ఎకరం రూ.10వేలు ఇస్తాం, రూ.12 వేలు ఇస్తా మని పోటీ పడి వస్తున్నారు. ఈ ఏడాది పత్తిలో లాభాలు అధికంగా రావడం వల్లే కౌలు ధరలు పెరిగాయి.

- మల్లయ్య, రైతు, తాడిచెర్ల

కూలీలకు నీడ, తాగునీరు, మెడికిల్ కిట్లు ఏర్పాటు

నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-మల్హర్‌రావు

'నవతెలంగాణ దినపత్రికలో' శుక్రవారం ప్రచురించిన 'పని ప్రదేశంలో ఉపాధి కష్టాలు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇదే రోజు ఉపాధిహామీ అధికారులు స్పందించారు. ఈజీఎస్ మండల ఏపీఓ గిరి హరీష్ తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఫిష్ బ్రీడింగ్ పనులు పరిశీలించారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు తాగునీరు, చలువ పందిళ్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడారు. కూలీలు కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు కూలి రూ.300 చొప్పున 100 రోజులకు రూ.30,000 జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలి పొందవచ్చన్నారు. ఎండ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో కూలీలు పని చేసే ప్రదేశాల్లో నీడ, నీరు, మెడికల్ కిట్లు వెంటనే ఏర్పాటు చేయాలని టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పక్కాగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



నవతెలంగాణ - ములుగు

జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్‌జీతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో రబీ(యాసంగి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిస్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేం ద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముం దస్తుగా తెలుసుకోవాలని అన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టు కొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని సూచించారు. హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిం చాలన్నారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, డీఎం జీసిసి ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్‌కుమార్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ భవనం వినియోగించడానికి

- అవకాశం కల్పించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

నర్సింగ్ విద్యార్థులకు తరగతులు నిర్వహణకు తాత్కాలికంగా ఆయుష్ భవనం వినియోగించడానికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్, సీహెచ్‌సీ, టీజీఎంఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ భవనంలోని రెండు అంతస్థులను నర్సింగ్ కళాశాల నిర్వహణకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కార్యాలయం నుండి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి, కళాశాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. తాత్కాలికంగా భవనం వినియోగం గురించి కమిషనర్ తో మాట్లాడతానని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఆయుష్ ఇంచార్జ్ తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి డీఈ రాందేవ్, ఏఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సాంబయ్య కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలో కొన్ని రోజుల క్రితం జన్నారపు సాంబ య్య మృతిచెందాడు. శుక్రవారం సాంబయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్‌బాబు, మాజీ గ్రంథాలయ చైర్మన్ సీనియర్ నాయకులు పోరిక గోవింద్‌నాయక్, కాకులమర్రి ప్రదీప్‌రావు, మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు, బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు లకావత్ నరసింహనాయక్ ఆధ్వర్యంలో సాంబయ్య తల్లిని, భార్య నాగమణిని, కుటుంబ సభ్యులను పరామ ర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బైకానీ ఓదేలు, కొంపెల్లి కష్టారెడ్డి, దర్శనాల సంజీవ, గూడూరు శ్రీనివాస్, గోదా కనకయ్య, గజ్జల రంజిత్, కుర్సపల్లి విజయ్, మీస రవి, మోహన్ రాథోడ్ పక్రుద్దీన్, కె హరిబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు



నవతెలంగాణ -ములుగు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగు యందు 2025 -26 గాను కొత్త అడ్మిషన్ల కోసం పరిధిలో పస్రా, చల్వాయి పరిసర గ్రామాలను అధ్యాపకులు డాక్టర్ జె సోమన్న ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల అధ్యాపకులు జె శంకర్, బి జగదీష్, టి శ్రీను, హెచ్ రమేష్ లు గ్రామంలో ఇంటింటికీ సందర్శిస్తూ విద్యార్థిని విద్యా ర్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవడం ప్రచారం నిర్వహించారు. విద్యార్థులకు కళాశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు.

వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌లో ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మామునూరు బెటాలియన్ సమీపంలోని ఫైరింగ్ రేంజ్‌లో జయశంకర్ జిల్లాలోని పోలీసు అధికారులు ఈ ఏడాదికి సంబంధించిన ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. శుక్రవారం నిర్వహించిన సాధనలో ఎస్పీ కిరణ్ ఖరే పోలీసు అధికారులు, సిబ్బంది పా ల్గొని పిస్టల్‌తో, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, వివిధ ఆటోమేటిక్ వెపన్లతో ఫైరింగ్ సాధన చేశారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ... ఫైరింగ్‌లో పోలి సు అధికారులు, సిబ్బంది పాల్గొని మంచి మెలకువలు నేర్చుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు కీలకమైనవన్నారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, డి.ఎస్.పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ-భూపాలపల్లి

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ... మెడి కవర్ వరంగల్ హాస్పిటల్ వారిచే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొముర య్య భవనంలో ఈనెల 23న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ వైద్యులు గుండె, కిడ్నీ డాక్టర్లు షఫీ పాలగిరి, శ్రవణ్ కుమార్ జోగుల పర్యవేక్షణలో శిబిరం నిర్వహిస్తారన్నారు. ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ హాజరై ప్రారంభించనున్నారని, భూపాలపల్లి పట్టణ ప్రజలు, కార్మికులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, ఏఐటీ యూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పించాలి

జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్త త అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తగల డానికి గల ప్రధాన కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు అవ గాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికా రులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రచారం చేపట్టి, ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. అనంతరం వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్ర త్తల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజలు సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య పరంగా వడదెబ్బ నుండి సురక్షితంగా ఉండడంతో పాటు ప్రాణ నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటలకు బయటికి రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయొద్దని, చేయాల్సి వస్తే ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి తెలిపారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలకు నీడ సౌకర్యం, ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందు బాటులో ఉంచాలని తెలిపారు. ఏదేని అస్వస్థతకు గురైతే అలసత్వం వహించగా తక్షణ వైద్య సేవలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సేవలకు 108, 102 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. రక్షణ చర్యలపై కార్మికులకు, వాహన డ్రైవర్లకు, ఆయా శాఖల సిబ్బందికి, తద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పశువుల సంరక్షణ కూడా చాలా ముఖ్యమని వాటిని ఎండ నుండి కాపాడుకోవాల్సిన భాధ్యత ఉందని అన్నారు. సమావేశంలో డీఎంహెచ్ఓ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, డిపిఓ నారాయణరావు, ఎన్సీడీ పిఓ డా రవి రాథోడ్ రవాణాశాఖ అధికారి మహ్మద్ సంధాని, వ్యవసాయ అధికారి వీరు నాయక్, సహాయ కార్మిక అధికారి వినోద, సిపిఓ బాబురావు, పశుసంవర్ధకశాఖ అధికారి కుమారస్వామి, డాక్టర్ ఉమా దేవి, డాక్టర్ సందీప్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బయో మందులు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

- రూ.6లక్షల విలువైన బయోమందులు స్వాధీనం
- ఏఎస్ పి శివం ఉపాధ్యాయ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీపీ

అనుమతులు లేకుండా నకిలీ విత్తనాలు, బయో మందులు విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు ఏఎస్‌పి శివం ఉపాధ్యాయ తెలిపారు. ఏఎస్పీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. అనుమతులు లేకుండా బయో మందులు నిలువ చేసి ఉంచిన ఓఇంటిలో ఎస్సై తాజుద్దీన్ పోలీస్, అగ్రిక ల్చర్‌శాఖ అధికారులు సంయుక్తంగా గురువారం అర్ధ రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ ప్రదేశంలో రూ. 6లక్షల విలువైన బయో మందులను స్వాధీనం చేసుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కందిచర్ల గ్రామంకు చెందిన రావూరి వెంకటేశ్వరరావు ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఆకులవారిఘనపురం కాలనీలో ఓ ఇంటిలో అద్దెకు ఉంటూ బయో మందులు నిల్వచేసి వెంకటాపురం, చెర్ల ప్రాంతాలలో విక్రయాలు జరుపుతున్నాడని అన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి 410 లీటర్ల ద్రవపదార్థం, 30కేజీల ఘనపదార్థం గల బయోమందులను పట్టుకోవడం జరిగిందన్నారు. పంచనామా నిర్వహించి బయోమందులను స్వాధీనం చేసుకు న్నామన్నారు. విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి, అతని వద్ద ఉన్న వ్యాను ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. రై తులను మోసం చేసే విధంగా నకిలీ విత్త నాలు, నకిలీ మందులు, అనుమతులు లేకుండా బయోమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్‌లకు పాల్పడి బం గారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపా రు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగులు పాల్పడిన, నిర్వ హించినా చర్యలు తీసుకుంటామని అన్నారు.

జగ్గన్నపేట అభివృద్ధికి ప్రత్యేక గ్రామ సభ

గ్రామానికి ప్రత్యేక నిధులు : డీఆర్డీఏ పీడీ సంపత్‌రావు



నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క చొరవతో , జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ ఆదేశాలతో మండల పరిధి జగ్గన్నపేట్ గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఆర్డీఏ పీడీ సంపత్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామానికి కావాల్సిన పనులను మంజూరు చేపించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ సభలో జిల్లా అధికారులు పాల్గొని గ్రామ ప్రజలకు కొన్ని పథకాల అమలు తీరు గురించి అవగాహన కల్పించారు. పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు హాజరై విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు.వివిధ శాఖల అధికారులతో పాటు జగ్గన్నపేట స్పెషల్ ఆఫీసర్ రహీముద్దీన్, కార్యదర్శి స్వాతి, వివిధ శాఖ సంబంధించిన అధికారులు, గ్రామంలోని ప్రముఖులు కిసాన్ కాంగ్రెస్ డిస్టిక్ ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముతనేని సదానందం, యూత్ అధ్యక్షులు కొఠారి శ్రీకాంత్, అరే వెంకన్న, సంగని శ్రీనివాస్, కవ్వంపల్లి సారయ్య, సతీష్, కొమురయ్య, మధు కుమార్, రవి, సాంబయ్య, రామకృష్ణారెడ్డి, గురువారెడ్డి సుబ్బారెడ్డి, అంజిరెడ్డి, చరణ్ సింగ్, బొజ్జ సతీష్, సంజీవ, తిరుపతి, విష్ణు, రమేష్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాలువలు పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



సాగునీటి కాలువలు, ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపూర్, హిమ్మత్‌నగర్, తమ్మడపల్లె (జి), మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు, ఎండిన పంటలను శుక్రవారం సర్వే చేయడం జరిగింది. మాట్లాడుతూ పూర్తి చేయవలసిన కాలువలు పెయింటింగ్‌లో ఉండడం వల్ల , భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండి రైతాంగం పూర్తిగా ఇబ్బందులే పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరోగ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ఒకటి రెండు అమలు చేసి మిగితా గ్యారెంటీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. అర్హులైన పేదలందరికీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సర్వే చేస్తుంటే గ్రామాలలో అనేక సమస్యలు బయట పడుతున్నాయన్నారు. గ్రామాల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల, ఎక్కడి సమస్యలు అక్కడనే పేరుకు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, ఎండి.షబానా, కాట సుధాకర్ , యాతం సమ్మయ్య, నీరెడ్డి కొమురయ్య, తాటికాయల రేణుక, వడ్లకొండ రాజు, ఎర్ర రవి ,సాకి నర్సింగ్, ఎండి.అలీమ్, సుధాకర్, జల్లెల శీను, నల్లతీగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నెల్లుట్ల, మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. మండల కేంద్రంలో మాడల్ స్కూల్ సెంటర్‌లో 216 మంది విద్యార్థులు, నెల్లుట్ల సెంట్రల్ లో 118 మంది విద్యార్థులు పరీక్షల కు హాజరయ్యారు. వీరి వెంట తహశీల్దార్ రవీందర్,ఎంపిడిఓజలంధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకుర్తి : పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈవో పోతుగంటి నర్సయ్య తెలిపారు. శుక్రవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో మండల కేంద్రంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో 620 మంది విద్యార్థులు పదవ తరగతి తెలుగు పరీక్షను వ్రాశారని తెలిపారు. పరీక్షల నిర్వహణను పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్‌కుమార్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు పోలీస్ బందోబస్తు నిర్వహించామని తెలిపారు.

సోమన్న హుండీ ఆదాయం రూ.14.79 లక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలోగల హరిహరుల దివ్య క్షేత్రం శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.14,79,121 వచ్చిందని ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. 2025 జనవరి 18 నుంచి 2025 మార్చి 21 వరకు భక్తులు హుండీలో సమర్పించిన 62 రోజుల కానుకల ఆదాయాన్ని శుక్రవారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ ఎం వెంకటలక్ష్మి పర్యవేక్షణలో లెక్కించామని తెలిపారు. హుండీలో అమెరికా కరెన్సీ నోట్లు 5 (14 డాలర్లు), ఇంగ్లాండ్ 3(15 పౌండ్స్), ఒమెన్ 1(100) బైసా వచ్చినట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, మహబూబాద్ చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవాట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ముత్తయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందు శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతునికి భార్య సునీత, ఇద్దరు కుమారులు తేజ సంతు ఉన్నారు. గ్రామానికి చెందిన లింగాల సందుజాదీపక్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు.

దారిని అడ్డుకున్న వారికి అధికారుల కౌన్సిలింగ్

నవతెలంగాణ-లింగాలఘణపురం



అంగన్‌వాడీ కేంద్రానికే వెళ్లే దారి లేకపోవడంతో పిల్లలురాక కేంద్రం పడిందని వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారు లకు చేసిన వినతికి స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు మండల అధికారులు కదిలి మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రం ఒకటికి దారి పునరుద్ధరణ పనులు చేపట్టారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన జరిగిన సమీక్షలో అంగన్వాడి సూపర్వైజర్ అంసమ్మ మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రానికి దారిని చుట్టుపక్కల వాళ్ళు అడ్డుకోవడంతో గత మూడు సంవత్సరాలుగా కేంద్ర మూతపడిందని పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. వెంటనే స్పందించిన తొసిల్దార్ రవీందర్ ఎంపీడీవో జీలేందర్ రెడ్డి ఏపీఎం రఘురామకష్ణ సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై శ్రావణ్ కుమార్ సూపర్వైజర్ హంసమ్మ బందం అంగన్వాడి సంగన స్థలం చేరుకొని పరిశీలించారు.

అంగన్వాడి కేంద్రానికి వెళ్లే దారిని డోజర్ తో దారి పనులు చేపట్టారు పనులను అడ్డుకునేందుకు వచ్చిన బుట్ రెడ్డి, హోలియామ్మలకు మహిళ అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు.అంగన్వాడి మూత పడడంతో అక్కడ పనిచేస్తున్న టీచర్ లీవ్ పెట్టిందని సూపర్వైజర్ తెలిపారు . సోమవారం వరకు వీధుల్లో చేరకపోతే సర్వీస్ నుంచి తొలగించాల్సిందిగా అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు

బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించడం అభినందనీయం

నవతెలంగాణ-పాలకుర్తి

విదేశీ విద్యకు తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని బ్రాహ్మణ సేవా సమితి పోచంపల్లి రమణారావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విదేశీ విద్యకు, పేద బ్రాహ్మణుల ఉన్నత చదువులకు ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించడం పట్ల కతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణ మేలుకోరే ప్రభుత్వంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కషి చేస్తుందని తెలిపారు. విదేశీ విద్యార్థుల కోసం రూ.30 కోట్లు కేటాయించడం పట్ల బ్రాహ్మణుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని తెలిపారు. విదేశీ విద్యకు, బ్రాహ్మణ సంక్షేమానికి 100 కోట్లు కేటాయించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర గోపాలరావు, కోట నీలిమ, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ అయ్యర్, పిఒపి చైర్మన్ సుశీల్ కుమార్, డాక్టర్ వింజమూరు సుధాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగు నవీన్ కుమార్ శర్మ, గూడ జయరాం, ధూప దీప నైవేద్యం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, లక్ష్మీనరసింహ శర్మ అమర్నాథ్ శర్మ తదితరులు కతజ్ఞతలు తెలిపారు.

వేసవిలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కొడకండ్ల

వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా గ్రామాలలో ఏఎన్ఎంలు ఆశాలు ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వైద్యం అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ అన్నారు. శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఏడితివేద వల్ల వాంతులు విరోచనాలు ఎక్కువ అవుతాయని ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని ప్రజలు వాటిని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రమోహన్, ఎస్ఐ రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎండాకాలంలో వచ్చే వ్యాధుల పై జాగ్రత్తలు : కలెక్టర్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-లింగాలఘణపురం



ఎండాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, హాజరయ్యారు. మండలంలోని అన్నిశాఖలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో మండలంలో రాబోవు ఎండాకాలంలో వచ్చే వ్యాధులపై జాగ్రత్త వహించాలని, జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు వాటి పురోగతి పైన, గ్రామాల్లో ఈ నెలలో ముగుస్తున్న ఎల్ఆర్ఎస్ గడువుపైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వి.హాతీరామ్, తసిల్దార్ పి.రవీందర్, ఎంపీడీఓ జి.జలంధర్ రెడ్డి ఆర్‌డబ్ల్యుఎస్, పీఆర్ ఏఈలు, ఎంపీఓ రఘురామకృష్ణ , ఏవో సిహెచ్. వెంకటేశ్వర్లు, మండల వైద్యాధికారి, ఏపీవో, ఈసీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాలను బ్యాంకర్లు సాధించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివద్ధికి బ్యాంకులు తోడ్పాటునందించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీ-అర్బన్, అర్బన్‌లలో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63 బ్రాంచీలు ఉండగా, వాటిల్లోని వివిధరుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 2024-25 సంవత్సరానికి లక్ష్యం రూ.4569.48 కోట్లు కాగా, మూడవ త్రైమాసికానికి రూ.3040.59 కోట్లతో 66.54 శాతం లక్ష్యాలను సాధించామని, వ్యవసాయ రుణాలకు గాను 70.89శాతం, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 71.35శాతం, ప్రాధాన్యత రంగాలకు 59.31శాతం మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ. 4045.72 కోట్లకుగాను 2399.62కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ. 523.76 కోట్లు కాగా, రూ.640.97 కోట్లు 122.38 శాతం మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధరుణాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార విస్తరణ లేదా కొత్త ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటు కోసం రుణాలను అందించేందుకు మేళా లను ఏర్పాటు చేయాలన్నారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రతీబ్యాంకు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. చివరగా నాబార్డు వారి 2025- 26 సంవత్సరంకి సంబందించిన పోటేన్షియల్ లింకేడ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.



ఈ సమన్వయ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఏఓ రామారావునాయక్, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో కులవివక్షతపై ప్రతిఘటన పోరాటాలు

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు
- అంబేద్కర్ అభయహస్తంకు మార్గదర్శకాలు ఇవ్వాలి



నవతెలంగాణ-జనగామ

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష, అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాల్లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నాగమయ్య కుంట ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లాస్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నేటికి దళితులకు చాలా గ్రామాలలో గుడి ప్రవేశం లేదన్నారు. బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం, దసరా పండుగ సందర్భంగా జమ్మిఆకు తెంపారని దాడి, హెూటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం, రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు. వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు, జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు.ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధమవుతుందన్నారు. సాంఘిక బహిష్కరణలు, జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్‌లో భాగంగా రూ.13లక్షలతో అంబేద్కర్ అభయహస్తం ప్రకటించిందని కానీ ఎటువంటి మార్గదర్శకాలు ఇవ్వలేదన్నారు. తక్షణమే బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు.

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుం దన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు. కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు .

ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల లలిత, నాయకులు మబ్బు ఉప్పలయ్య, గద్దం యాదగిరి, శైలజ, అరూరి కృష్ణ, బొట్ల శ్రావణ్, జి.మనోహర్, మచ్చ సంధ్య, కాకర్ల రమేష్, శోభ, లక్ష్మీ, మంజుల పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి

నవతెలంగాణ-జనగామ

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డెకరేషన్ లో సర్దార్ సర్వాయి పాపన్న పేరుతో జనగామ జిల్లాను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని వెంటనే అమలు చేసి జనగామకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి డిమాండ్ చేశారు. ఈ మేరకు గౌడ ఐక్య సాధన సమితి గౌడ కల్లుగీత కార్మిక సంఘాలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ధర్నాకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నదని నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ అంటేనే పోరాటం చైతన్యం దిక్కారస్వరమని జనగామ ప్రాంతానికి తెగువ తెగింపును 350 సంవత్సరాల క్రితమే సర్దార్ సర్వాయి పాపన్న చూపించాడని తెలిపారు. సామాన్య గౌడ కుటుంబంలో పుట్టి పీడనకు గురవుతున్న బడుగు బలహీన వర్గాలను నిమ్నజాతులను కలుపుకొని ఏకకాలంలో నైజాము నవాబును ఢిల్లీ సుల్తాను ఎదిరించి పోరాడి గోల్కొండ కోటను ఏలిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని తెలిపారు. ఇంత గొప్ప చరిత్ర ఉన్న యోధుని పేరుమీద జిల్లా పేరు పెట్టడం సమంజసమని, దీని ద్వారా భవిష్యత్ తరాలకు పాపన్న గురించి తెలిసే అవకాశం విస్తతంగా ఉంటుంది అన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కారు జనగామను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గీత కార్మికుల సంక్షేమం సామాజిక భద్రత ఆర్థిక భరోసా కల్పించి వత్తిదారులందరికీ సేఫ్టీ మోకులు పెండింగ్ లో ఉన్న



ఎక్స్‌గ్రేషియోలకు నిధులు విడుదల చేయాలి అందుకోసం కల్లుగీత వత్తికి ఈబడ్జెట్ సమావేశాలలో ఐదు వేల కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన మద్దతు ప్రకటించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు భీమగోని చంద్రయ్య, జనగామ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కంకటి రాజయ్య, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్ బాల్నే రాజయ్య బస్వాగాని మహేందర్ సమ్మయ్య ఉప్పునూతల అయోధ్య వడ్లకొండ వెంకటేష్ బండపల్లి శంకరయ్య బుర్ర లక్ష్మీనారాయణ యాదాంఢ్ల పరంధాములు ఉమాపతి రావుల శ్రీనివాస్ అంబాల శ్రీనివాస్ బోయిని రమేష్ ఎడ్ల వసంత్ బెజ్జం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా పేరు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణము చేయాలని తెలంగాణ గౌడ సంఘాల సమన్వయవేదిక నాయకులు అంబాల నారాయణగౌడ్, వంగ సదానందంగౌడ్, పంజాల జైహింద్‌గౌడ్, కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు బూడిద గోపి, బాల్నే వెంకట మల్లయ్యల తో పాటు పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. వేదిక సమన్వయర్త కన్న పరశురాములు గౌడ్ అధ్యక్షతన రాష్ట్రంలో గల గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముందు నిర్వహించిన దీక్ష శిబిరంలో వారు పాల్గొని ప్రసంగించారు. అలాగే ఇతర బహుజన కులాలకు చెందిన నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. దీక్ష ప్రారంభించే ముందు చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు.

హైద రాబాద్ తో పాటు నిర్మల్ , ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, సిద్ధిపేట, యాదాద్రి, వరంగల్, హన్మకొండ, సూర్యాపేట, నల్లగొండ, రంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన గౌడ సంఘాల నాయకులు, బహుజన నాయకులు చీపురు మల్లేశ్ యాదవ్, చల్లా సుధీర్ రెడ్డి, అంకెనపల్లి వేంకటేశ్వర్లు, సానాది రాజు, గిద్ద రామ్నార్సయ్య, గొలుసుల దుర్గాచలం తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. 120 మంది నాయకులు దీక్షలో పాల్గొన్నారు. కాగా సుమారు రెండు వేలకు పైగా గౌడ కులస్తులు, గీత కార్మికులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర గురించి పోరాట పటిమ గురించి అనేక మంది ప్రసంగించారు. కళాకారులు తమ పాటల ద్వారా అలరించారు.

శిబిరంలో పాల్గొని ప్రసంగించిన వారిలో జిల్లా నాయకులు బైరాగోని యాదగిరి, నామాల శ్రీనివాసు, దూడల సిద్దయ్య, మెరుగు బాలరాజు, మార్క ఉపేందర్, తీగల సిద్దులు, అంబాల రఘునాథ్ గౌడ్ అంబాల ఆంజనేయులు గౌడ్, మనోజ్ కుమార్ గౌడ్ మారగోని సిద్దయ్య గౌడ్, శ్రీనివాసు, తాల్లపల్లి శివరాం గౌడ్, బాల్దే వెంకట మల్లు, బూడిద గోపి, మేకపోతుల ఆంజనేయులు గౌడ్, పొరుగు జిల్లాల నాయకులు పల్సాం సోమన్న, జెక్కె వీరాస్వామి, ఉడుతల బాలకష్ణ, మార సోమరాజు, పాల్సం వెంకన్న,గుండాల మల్లేశ్ గౌడ్, బబ్బురి భిక్షపతి, బత్తిని వారి పులి శివకుమార్ పంజాల నర్సయ్య, పొన్నాల నారాయణ, బుర్ర పరశురాములు, అయిలోని సుధాకర్, పొడిశాల వెంకన్న, తండ రమేష్, పాంజాల శ్రవణ్, బొనగాని యాదగిరి, రామ్మోహన్ గౌడ్, సుదగాని హరిశంకర్, ఉస్మానియా సాంబశివుడు, వంగ రేణుక, లతా గౌడ్, సతీశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

జెడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కొడకండ్ల



ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో కిరణ్ చంద్రశ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివద్ధి రికార్డుల పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి మండల అభివద్ధి కి భాగస్వాములు కావాలని సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా ప్రజలకు సకాలంలో తాగునీరందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరిండెంట్ ఉమామహేశ్వర్ మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- జనగామ డిఆర్‌డిఓ పిడి వసంత

నవతెలంగాణ-పాలకుర్తి



వేసవిని దష్టిలో పెట్టుకొని గ్రామాలతో పాటు ఆవాస ప్రాంతాల్లో తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారిణి, డిఆర్‌డిఓ పిడి వసంత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు అధ్యక్షతన జరిగిన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ గ్రామాల్లో, ఆవాస ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు చేపట్టి, అద్దెకు బోరు బావులను తీసుకొని ప్రజలకు త్రాగునీరు అందించాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు ఉపాధి కూలీల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని, ఉపాధి కూలీలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ ప్రదేశాల్లో త్రాగునీటిని అందుబాటులో ఉండే విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని, వడదెబ్బ తగల కుండా నివారణ చర్యలకోసం ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధి హామీ పనుల సందర్భంగా ఉపాధి కూలీలు ఆరోగ్య సూత్రాలను పాటించాలని సూచించారు. పంటల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకునేందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించే విధంగా కృషి చేయాలన్నారు. లేఅవుట్ క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకున్న వారు ఈనెల 31లోగా ఫీజు రాయితీ పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఎంపీఓ రవీందర్, ఏపీవో అంబాల మంజుల, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగుల ప్రశాంతి, ఏఓ శరత్ చంద్ర, వైద్యాధికారి జావిద్, మండల పశు వైద్యాధికారి దేవి రెడ్డి అశోక్ రెడ్డి తో పాటు పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ జిల్లా పేరు మార్చొద్దు : జేఏసీ

నవతెలంగాణ-జనగామ



చారిత్రక నేపథ్యం గల జనగామ జిల్లా పేరు ఎట్టి పరిస్థితుల్లో మార్చవద్దని జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జనగాం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లా పేరు మార్చే ఉద్యమాలు చేయొద్దని కుల సంఘాలకు విజ్ఞప్తి చేశారు. జనగామ అనే పేరు ఒక చారిత్రక నేపథ్యం ఉన్న ప్రజా చైతన్యం తీసుకువచ్చే పేరు అని అన్నారు. జనగామ గడ్డపై ఎందరో మహనీయులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి నల్ల నర్సింహులు, చుక్క సత్తయ్య బమ్మెర పోతన పాల్కురి సోమనాథుడు ఇంకా ఎందరో గొప్ప నాయకులను కన్న గడ్డగా వీర గడ్డగా జనగామకు ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన పేరు కొనసాగుతూ వస్తుంది అన్నారు. ఇటువంటి పేరును మార్చడం అంటే తల్లి పేరును మార్చడమే అవుతుందన్నారు. పేరు మార్చడం సరైనది కాదన్నారు. కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆసర్ల సుభాష్, వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లరావు, టీజీవిపి పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

నవతెలంగాణ-కొడకండ్ల

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ గ్రామాలకు చెందిన యూత్ అధ్యక్షులు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం చేస్తున్న ప్రజాసం క్షేమ పథకాలను యూత్ నాయకులు ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అపోహాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

హక్కుల సాధన కోసం యాదవులు ఐక్యంగా ఉద్యమించాలని యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తాటికొండ వెంకటేష్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు బైకాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బైకాని ఐలేష్ యాదవ్ తో కలిసి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో యాదవులు అభివద్ధి చెందాలని తెలిపారు. ఈనెల 28న జనగామ లో గల ఎన్ ఎమ్ ఆర్ గార్డెన్ లో జరిగే యాదవహక్కుల పోరాట సమితి యాదవ శంఖారావం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నా యకులు చెవుల రాజు, కొంగరి రాములు, జక్కుల కొండయ్య చిలువేరు సంపత్, జక్కుల రాజు, తొడుసు మల్లేష్, బెతు కుమారస్వామి, లింగన్న, మహేందర్, శీల లింగన్న, వెంకన్న, అనిల్, నరేష్, సాయిబాబు, నాగరాజు, సంపత్‌లు పాల్గొన్నారు.

వేగంగా ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అనధికార లే అవుట్ ప్లాట్లు, అనధికార లే అవుట్ లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను ఈనెల 31లోగా క్రమబద్ధీకరించి రుసుం చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుం చెల్లించి.. రాయితీని పొందుతూ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు 25శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణ చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు జిల్లా లో 2415 మంది దరఖాస్తుదారులు ఎల్‌ఆర్‌ఎస్ కి రుసుము చెల్లించారని, ఈ ఒక్కరోజే 200 మందికి ప్రొసీడింగ్ అందించామన్నారు. మిగతా వాటికి కూడా త్వరగా క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ పూర్తి చేసి ప్రొసీడింగ్ లను జారీ చేయాలనీ సంబంధిత అధికారులకు తెలిపారు.

పదవ తరగతి పరీక్షల సరళని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

శుక్రవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల సరళిని శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్‌సింగ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినివిద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో 8183కి గాను పరీక్షలకు హాజరైన వారి సంఖ్య 8176 కాగా 7 గైహాజరైనట్లు తెలిపారు. 99.91 శాతం నమోదు అయ్యింది. జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి, కేసముద్రం, కురవి, మహబూబాబాద్ మండలాలలో పరీక్షలను పరిశీలించారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి శుక్రవారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.30 లక్షలు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.53 లక్షతో నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం అనారోగ్యంతో చికిత్స పొంది ఈ మధ్యకాలంలో ఇంటికి వచ్చిన రంగు సారయ్యను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి, వెంకట్రామయ్య, బొమ్మకంటి రాంబాబు, చల్లా సురేష్, పెనుగొండ పుల్లయ్య, కొలిపాక రవి, పసుపులేటి సతీష్, బానోతు రాజు, పుల్లూరి బాలరాజు, దుర్గాప్రసాద్, దుర్గారావు, భూక్య శ్రీను, నాగ్య, రఘుపతి, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీ కుటుంబానికి రూ.30 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి



- తీవ్రంగా గాయపడిన కూలీలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రమాదానికి గురై మరణించిన వ్యవసాయ కూలీ గూడెల్లి అరుణ కుటుంబానికి రూ.30 లక్షల ఎక్స్ గ్రేషియా, తీవ్ర గాయాలైన క్షతగాత్రులకు రూ.10 లక్షలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 21 శుక్రవారం నరసింహులపేట మండలం పెద్దనాగరం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మహబూఆబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించిన అరుణ మృతదేహాన్ని సందర్శించి, తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి అనంతరం వీరయ్య మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ పనులు ఉపాధి పనులు లేక జీవనం గడుపుటకు రోజు కూలీకి దూరప్రాంతాలకు ఆటోలపై వెళ్లి పనులు చేసుకుంటూ జీవనం గడుపుకుంటున్నారన్నారు. శుక్రవారం ఉదయం పనులకు వెళ్తుండగా ఆటో వెనుక నుండి లారీ ఢీకొట్టగా ఆటో బోల్తా పడి ఆటో లో ఉన్న కూలీలు తీవ్ర గాయాలై అరుణ అనే కూలి ఆస్పత్రిలో మరణించింది. మిగతా కూలీలు తీవ్ర గాయాలతో మహబూబాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు మార్చి నెల వచ్చినప్పటికీ ఇప్పటికీ చర్లపాలెం గ్రామంలో జాబ్ కార్డు ఉన్నవారందరికీ పనులు కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యం ఉందని, వాళ్ళ పనులు కల్పించినట్లయితే కూలీలు బయటికి వెళ్లేవారు కాదని వారన్నారు. ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా జాబ్ కార్డుదారులందరికీ ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురైన వ్యవసాయ కూలీల కుటుంబాలను ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గణేష్, కుటుంబాల బాధితులు బంధు సమ్మయ్య, గూడేల్లి శేఖర్, తదితర బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

డైలీ వైజ్ వర్కర్ల పొట్టపై కోతపెట్టిన జీవో 64







- డైలీ వైజ్ వర్కర్ల సమ్మెతో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఉపవాసం
- గత ప్రభుత్వం తెచ్చిన జీవో అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం
- పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ముందు విద్యార్థుల ఇబ్బందులు

నవతెలంగాణ-గార్ల:

గిరిజన ఆశ్రమ పాఠశాలలో డైలీవైజ్‌గా విద్యార్థులకు వంటలు చేస్తున్న కార్మికులు, పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల పొట్టపై జీవో64 కోలుకోలేని దెబ్బ తీసిందని కార్మికులు వాపోతున్నారు. బయ్యారం, గార్ల, ఇర్సులాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో మొత్తం సుమారుగా 860 మంది హాస్టల్ డైలీ వైజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్లు మొత్తం 18 మంది కార్మికులు ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్‌లలో విధులు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో, హాస్టళ్లలలో పని చేస్తున్న డైలీ వైజ్, కాంటినెంట్, పార్ట్ టైం వర్కర్లకు గత 30 సంవత్సరాలకు పైగా జిల్లా కలెక్టర్‌ల గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు. కాని 2021 జూన్ 15న గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. సరిగ్గా ఇదే వారి పాలిట శాపంగా మారి కార్మికులకు రోజు వారి వేతనాలు తగ్గుతుండటంతో రోజు వారిగా పని చేసే కార్మికులు పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ చందంగా తయారైందని డైలీ వైజ్ కార్మికులు ఆవేదన పడుతున్నారు.

● జీవో నెం.64తో భారీగా తగ్గుతున్న వేతనాలు

పెరిగిన ధరలకు అనుగుణంగా డైలీ వైజ్ కార్మికుల వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉండడం డైలీవైజ్ కార్మికులకు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.64ను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేస్తున్నడంతో డైలీ వైజ్ గిరిజన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈజీవో ప్రకారం చెల్లిస్తున్న వేతనాలు నెలకు రూ.4 వేల నుండి రూ.12 వేల వరకు నష్టపోతూ ఆర్థికంగా వెనుకబడుతూ కుటుంబ పోషణ భారంగా మారుతుందని పలువురు డైలీవైజ్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు పెంచి డైలీ వేజ్ కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా తీసుక వచ్చిన జీవో నెం64ను అమలు చేస్తుందని వాపోయారు.

● పదవ తరగతి విద్యార్థులపై ప్రభావం

యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నుండి సమ్మె ప్రారంభించడంతో డైలీ వైజ్ కార్మికుల సమ్మెతో ఈనెల 21వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై తీవ్రంగా ప్రభావం పడే అవకాశం ఉందని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

● గత రెండు రోజులుగా హాస్టల్‌లో లోపించిన పారిశుద్యం

కార్మికులు రెండు రోజులుగా సమ్మెలో ఉండటంతో హాస్టల్‌లో విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. ఉదయం టిఫిన్ సకాలంలో తయారు కాకపోవడంతో స్కూలుకు వెళ్లిన విద్యార్థులు మధ్యాహ్నం వరకు భోజనం చేసేందుకు నానా తంటాలు పడ్డారు. హాస్టల్‌లో డైనింగ్ హాల్, వసతి గృహ పరిసరాలు ఎక్కడ పడితే అక్కడ పారిశుధ్యం, నీటి నిల్వలతో వసతి గృహ పరిసరాలు అస్తవ్యస్తంగా ఉంది. కార్మికులు ఇలాగే సమ్మెను కొనసాగిస్తే విద్యార్థులు ఒక్క పూట వస్తులు ఉండటం, పారిశుధ్య లోపంతో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు మదన పడుతున్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం తెచ్చిన జీవో. నెం.64 అమలును నిలిపివేసి పాత పద్దతి లోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

జీవో నెం. 64ను తక్షణమే రద్దు చేయాలి



డైలీ వైజ్ కార్మికులకు పొట్ట కొడుతున్న జీవో నెం 64ను తక్షణమే రద్దు చేసి, పాత పద్దతి ప్రకారం జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి. రోజు వారి వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం తగ్గిస్తూ ఉండటం దారుణం.

కందునూరి శ్రీనివాస్, సీఐటీయూ మండల కన్వీనర్

చాలిచాలనీ వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్నాం



గత 30 సంవత్సరాల కాలం నుండి చాలిచాలనీ వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించు కుంటున్నాం. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రోజు వారి వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలి.

-భూక్య వీరన్న, డైలీవైజ్‌వర్కర్

అక్రమ అరెస్టులను ఆపాలి..



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ

కార్మిక సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఆపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు.

శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో కార్మిక సంఘాల జిల్లానాయకులు దుండి వీరన్న, కొండ ఉప్పలయ్య, జినక సైదులులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. మార్చి 21న అసంఘటిత రంగ కార్మికుల మహాధర్నాకు హాజరయ్యేందుకు హైదరాబాద్ బయలుదేరిన భవన ఇతర నిర్మాణ కార్మికులను ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసనగా తమ మండల కేంద్రంలో నేడు(శనివారం) ధర్నాలు, నిరసనలలు తెలియజేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని ఉప్పలయ్య తెలిపారు.

● అక్రమ అరెస్టులు అ ప్రజాస్వామికం...

-ప్రజా సంఘాల నాయకుల ఖండన

కార్మిక హక్కులు సమస్యల కోసం చలో హైదరాబాద్ వెళుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజా సంఘాల నాయకులు ఖండించారు. శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు సీఐటీయూ నాయకులకు సంఘీభావం ప్రకటించారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు వారికి చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కార్మిక సంఘాలు పోరాడుతాయని స్పష్టం చేశారు. కార్మిక సంఘాలకు మద్దతుగా సామాజిక సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందల రమేష్, సీపీఐ(ఎం) మండల నాయకులు బోడపట్ల రాజశేఖర్, దొంతు సోమన్న, దొంతు మమత, శ్రీదేవి, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



క్షతగాత్రులకు కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-మహబూబాబాద్

నర్సింహులపేట మండలం పెద్దనాగారం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మానుకోట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి తమ బృందంతో వెళ్లి శుక్రవారం పరామర్శించారు. బాధితులను అడిగి జరిగిన ఘటన గురించి ఆరా తీశారు. వారి వారి కుటుంబ నేపథ్యాలు తెలుసుకుని చలించిపోయారు. అనంతరం మిడియాతో మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని దళిత పేద కుటుంబాలు రోడ్డు ప్రమాదంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయని, ఆర్థికంగా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన అరుణ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వారి వెంట కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు మందుల మహేందర్, ప్రశాంత్, కందిపాటి బిక్షపతి .కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే వ్యవసాయ కూలీల మరణాలు

- మరణించిన కుటుంబానికి రూ.30 లక్షలు, గాయపడిన వారికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలకు పనులు కల్పించక పోవడంతోనే వలసలు వెళుతూ ప్రమాదానికి గురికావడం జరుగుతుందని, వలస కూలీలుగా వెళుతూ ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాదానికి గురై మరణించిన కుటుంబానికి రూ.30 లక్షలు, గాయపడిన వారికి రూ.పది లక్షలు ఎక్స్‌గ్రేషియా పభుత్వం అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.యాకూబ్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దొనక దర్గయ్య లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల సమయంలో కూలికి వెళ్తున్న క్రమంలో ఆటోను వెనక నుండి లారీ ఢీకొట్టగా ప్రమాదానికి గురై మరణించిన మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన గూడెల్లి అరుణ స్వగృహానికి వెళ్లి అరుణ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం యాకూబ్, దర్గయ్యలు మాట్లాడారు. ఈ మరణాలు ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కూలీలకు ఉపాధి హామీ పథకంలో పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని దినాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిఎడల అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని ప్రభుత్వంపై ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యాచరణ సిద్ధం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబానికి గాయపడిన వారికి అన్ని విధాల ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు.

ఎల్లంపేటలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్..

- ఫీల్డ్ అసిస్టెంట్ విచారణ పై వివాదాస్పదం
- పోలీసుల రంగ ప్రవేశంతో విచారణ వాయిదా వేసిన ఎంపీడీవో విజయ



నవతెలంగాణ-మరిపెడ

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగాయని, సమగ్ర విచారణ జరపాలన్న దరఖాస్తుపై విచారణ నిర్వహించేందుకు వెళ్లిన అధికారులకు అనుకోని షాక్ తగిలింది. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామానికి వంగూరి మహేష్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనుల చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయని గ్రామానికి చెందిన ఓవర్గం వారు జిల్లా డీఆర్డీవోకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో సదరు అవకతవకలపై విచారణ చేయాలని సమస్యలను మరిపెడ ఎంపీడీవో విజయకు ఎండాస్ చేయటం జరిగింది. దీనిపై శుక్రవారం ఎంపీడీవో, ఎంపీవోలు కార్యదర్శి గ్రామానికి వెళ్లి జీపీ కార్యాలయంలో విచారణ ప్రారంభించారు. అయితే అదే సమయానికి అక్కడికి కొంత మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు చేరుకుని ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ వాగ్వాదానికి దిగారు. వాగ్వాదం కాస్తా గొడవకు దారి తీయటం విచారణకు అడ్డుపడుతుంటంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు. ఘర్షణ వాతావరణం ఏర్పడటంతో విచారణను వాయిదా వేసినట్లు ఎంపీడీవో విజయ తెలిపారు.

శ్రీనివాసరెడ్డి సేవలు మరిచిపోలేము

- ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్



నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి పార్టీకి చేసిన సేవలను మర్చిపోలేనివని ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన దశదిన కర్మ శు క్రవారం హైదరాబాద్‌లో నిర్వహించగా రామచంద్రునాయక్ పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా నూకల రంగారెడ్డిని వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, నూకల శ్రీరంగారెడ్డి, మరిపెడ ప్రముఖ వ్యాపారస్తులు ఉప్పల వెంకటేశ్వర్లు, ఉప్పల సత్యనారాయణ, అడ్వకేట్ మూడో బాలు చోహన్, గార్లపాటి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

- ఎంపీడీవో వేణుమాధవ్



నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వేణుమాధవ్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించారన్నారు. ఈపథకానికి 21 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన గల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్, కులం, ఆదాయం, రేషన్‌కార్డు, పాన్ కార్డు, పాస్ ఫోటో, బాంక్ అకౌంట్ పూర్తి వివరాలతో https://tgobmmsnew.cgg.gov.inలో ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

డైలీవేజ్ వర్కర్లకు కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలి

- వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-గార్ల:

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్‌లలో డైలీవేజ్, కాంటినెంట్, పార్ట్ టైం వర్కర్‌లు గత 30 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న కార్మికులకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రాకారం వేతనాలు చెల్లించాలని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా డైలీ వేజ్ కార్మికులు సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె నిర్వహిస్తున్న కార్మికులు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా డైలీ వేజ్ కార్మికులుగా పని చేస్తున్న పేద గిరిజనులకు ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ నెం.64 ప్రకారం వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. దీని ఫలితంగా ఈకార్మికుల వేతనాలు రూ.4380 తగ్గుతున్నాయని, వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వం వేతనాలు తగ్గించడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్నారు. ఆర్థిక శాఖతోసహా ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్ళామని దీనిపై చర్చ జరుగుతుండగానే వీరికి పెండింగ్ లో



వున్న వేతనాలను ఈనెల 14 వతేదీన చెల్లించిన్నప్పటికి, జిల్లాలలో వేతనాలను తగ్గించి చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా అన్ని జిల్లాలలో యథావిధిగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం పాత వేతనాలను చెల్లించారని, జిల్లాలో కూడా డైలివేజ్ వర్కర్ల జీతాల బిల్లు, పాత జీతాలు అనగా జిల్లా కలెక్టర్ కనీస వేతనాల ప్రకారం చేసిన బిల్లులు పాస్ చేసి, తక్కువగా చెల్లించిన వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, కార్మికులు బి.వీరన్న, నరసింహారావు, లక్ష్మి తదితరులు ఉన్నారు.



మైనర్ బాలికకు అబార్షన్

నవతెలంగాణ-తొర్రూర్

ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎన్ని హెచ్చరికలు చేసినప్పటికీ తొర్రూర్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులలో ఆగడాలు ఆగడం లేదు. దీనికి శుక్రవారం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మైనర్ బాలికకు అబార్షన్ చేసిన సంఘటనే నిదర్శనం. ఈసంఘటనపై సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తొర్రూర్ పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి రెండు రోజుల క్రితం తొర్రూర్ డివిజన్ పరిధిలోని నర్సింహులపేట మండలం లోని ఒక గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలిక కడుపు నొప్పితోవైద్య పరీక్షలు నిర్వహించుకోగా గర్భవతిగా నిర్ధారణ అయింది. అయితే శుక్రవారం సదరు మైనర్ బాలికను తన తల్లి తీసుకొని సదరు ప్రైవేటు ఆసుపత్రికి వచ్చిందని, అప్పటికే బాలిక తీవ్ర కడుపు నొప్పితో బాధ పడుతుందని తెలిపారు. అయితే ఆస్పత్రి వారు మైనర్ బాలికకు అబార్షన్ చేసినారని దీనిపై వివరాలు సేకరించామని, అబార్షన్ చేసి తొలగించిన పిండాన్ని ఫొరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తామని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పోలీసు శాఖను కోరామని, సంఘటన వివరాలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయి పూర్తి విచారణ జరిపిన తర్వాత బాధ్యులపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చట్టానికి వ్యతిరేకంగా ఎవరు పాల్పడినా ఎంతటి వారైనా శిక్ష తప్పదని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగవాణి, ద్వారా పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జ్వలిత, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో, జిల్లా వైద్యాధికారులు, సీడీపీవో స్థానిక పోలీసులు ఆసుపత్రిని సందర్శించిన వారిలో ఉన్నారు.

పశువుల అంగడి వేలం

నవతెలంగాణ-తొర్రూర్

పురపాలక సంఘం తొర్రూర్ పరిధిలో ప్రతి మంగళవారం నిర్వహించే పశువుల రహదారి, మేకల, గొర్రెల రహదారి, కమేళా, చికెన్ వ్యర్థాల సేకరణలకు 2025-26 సంవత్సరానికి గాను వేలం పాటలో పాల్గొన దలచిన వారు తేదీ 22వ తేదీ(నేడు) సాయంత్రం 5 గంటల వరకు డీడీలను సమర్పించి వేలంలో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రమాదల నివారణకు చర్యలు తీసుకోవాలి

- నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సింహులపేట వద్ద మిర్చి కూలీల వాహనం బోల్తా ఒకరు మృతి, పలువురు గాయాలుకాగా మహబూబాబాద్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శించిన అనంతరం తిరిగి వస్తు ప్రమాద స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తొర్రూర్ మండలానికి చెందిన చర్లపాలెం, ఫతేపురం గ్రామాలకు చెందిన మిర్చి కూలీలు రోజువారీ కూలీ పనుల నిమిత్తం వాహనంలో బయలుదేరారు. ఈక్రమంలో వారు ప్రయాణిస్తున్న వాహనం నాగారం గ్రామ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది.. మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆస్పత్రిలో బాధితులను పరామర్శించి. హాస్పిటల్ నుండి తిరిగి వస్తున్న సందర్భంగా ఝాన్సీ రెడ్డి ప్రమాదం జరిగిన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. రోడ్డు ములమలుపు ఉన్నందున రోడ్డు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న వారు, అక్కడి రోడ్డు పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూసుకోవాలని ఝాన్సీ రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల కుమార్, మెరుగు మల్లేశం, సోమ రాజశేఖర్, మహేష్‌యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలు తొలిరోజు ప్రశాంతం



నవతెలంగాణ-పెద్దవంగర:

పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మం డల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాం ˘శాలలో తొలి రోజు తెలుగు పరీక్ష జరి గింది. విద్యార్థులను అరగంట ముందు నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. తొలిరోజు కావటంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, వారి సహాయకులు కేంద్రాల వద్దకు తోడుగా వచ్చారు. దీంతో పరీక్ష కేంద్రాల వద్ద సందడిగా కనిపించింది. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించారు. కాగా మండలంలోని మొత్తం 203 మంది విద్యార్థులకుగాను వంద శాతం విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు హాజరైనట్లు పరీక్షల ముఖ్య నిర్వహణాధికారి బి.వెంకటేశ్వర్ రావు వెల్లడించారు.

బీరాసాగర్ అటవీ ప్రాంతంలో కార్చిచ్చు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని బీరసాగర్, అంబట్‌పల్లి శివారు అటవీ ప్రాంతంలో కార్చిచ్చు మంటలు అంటుకొని చెట్లతోపాటు విలువైన మొక్కలు ఖాళీ బూడిదవుతున్నాయి. అయినా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి సంవత్సరం అటవీ ప్రాంతంలో మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు మధ్యలో అడవిలో మంటలు అంటుకొని చెట్లు మొక్కలు నివసించే అటవీ జంతువులతో పాటు జీవచరాలు, చిన్న చిన్న జంతువులు కూడా కార్చిచ్చుకు దహనమవుతున్నాయి. అటవీశాఖ అధికారులు మంటలు ఆర్పి, ముందస్తు చర్యలు చేపట్టి చెట్ల తోపాటు అడవి జంతువులను కాపాడాలని ప్రజల కోరుతున్నారు.

నూతన తహసీల్దార్ సురేష్‌బాబుకు సన్మానం

నవతెలంగాణ -తాడ్వాయి



మండల నూతన తహసీల్దార్ సురేష్‌బాబుని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి శుక్రవారం మర్యాదాపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేయాలని కోరారు. మండలంలోని వివిధ ఆర్థిక, భౌగోళిక అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోర్సబెల్లి సావిత్రి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కోర్సబెల్లి పద్మ, వార్డ్ మెంబర్ రేగ శ్రీదేవి, పాయం నిర్మల, గ్రామ కమిటీ అధ్యక్షురాలు జయ, పాయం కరుణ, రేగ అనూష, రేగ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం



అన్ని చర్యలు తీసుకున్నాం : ఎంఈఓ కేశవరావు

నవతెలంగాణ-తాడ్వాయి

2024-2025 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం తాడ్వాయి మండలంలోని పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఇందిరానగర్ జెడ్‌పి హెచ్ఎస్ పాఠశాల, మేడారం ఇంగ్లీష్ మీడియం, రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 4 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 143 మంది విద్యార్థులు, 4 ప్రభుత్వ గిరిజన ఆశ్రమం, 1కేజీబీవీ పాఠశాలలో 155 మంది విద్యార్థులు, మొత్తం విద్యార్థులు 298 మంది విద్యార్థులు 10 పరీక్ష రాస్తున్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద, పస్రా సీఐ గద్ద రవీందర్, స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆకతాయిలు అలజడి చేయకుండా పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల సమీపంలో 163 సెక్షన్ విధించినట్టు సీఐ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని మండల విద్యాధికారి రేగ కేశవరావు తెలిపారు. వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యంతో పాటు, వైద్య సిబ్బందిని సైతం నియమించడం జరిగిందన్నారు. ఎవరైనా ఆకతాయిలు పరీక్ష కేంద్రాల వద్ద అలజడి సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మంగపేట : పదవ తరగతి వార్షిక పరీక్షలు మంగపేట మండలంలో శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్టూడెంట్స్ పరీక్షలు రాశారు. మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న 379మంది స్టూడెంట్స్‌కు గాను శుక్రవారం జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షకు 379మంది స్టూడెంట్స్ హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారిణి పొదెం మేనక తెలిపారు. మండలంలోని కమలాపురం హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 150మంది,



మంగపేట హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 131మంది, రాజుపేట హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 98మంది వార్షిక పరీక్షకు హాజరు అయినట్లు ఎంఈఓ తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయం కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గణపురం : మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం ఉదయం 9.30గంటలకు ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12.30గంటల వరకు జరిగాయి. మండల కేంద్రం లోని మోడల్ స్కూల్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ పరీక్ష నిర్వహణను పరిశీలించారు. మండలంలో గణపురం, చేల్పూర్ రెండు సెంటర్లలో 360 మంది విద్యార్థులకు గాను 359 మంది హాజరు కాగా.. ఒకరు గైర్హాజరైనట్లు ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా స్థానిక ఎస్సై రేఖఅశోక్ పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు ఇన్చార్జి ఎంఈఓ ప్రకాష్ బాబు తెలిపారు. మొత్తం 403 విద్యార్థులలో బాలుర పరీక్ష కేంద్రంలో 203, బాలికల పరీక్ష కేంద్రంలో 200మంది హాజరైనట్టు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఎస్సై కే పవన్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించినట్టు చెప్పారు.

పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం

వైద్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశాల ఆదేశాల మేరకు శుక్రవారం పదవ తరగతి పరీక్ష కేంద్రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల కొరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సుస్మిత తెలిపారు.









జిల్లా ఆస్పత్రిలో కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం

నవతెలంగాణ- ములుగు



ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన డ్రంకన్‌డ్రైవ్ నిందితులకు శిక్షలో భాగంగా జిల్లా ఆస్పత్రిలో ములుగొ హెచ్ఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. ములుగు పోలీస్ స్టేషన్ పరిధి వాహన తనిఖీలాలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టు బడిన వారందరిని ములుగు కోర్ట్ నందు ప్రవేశపెట్టగా సబ్ కోర్ట్ జడ్జి కన్నయ్య లాల్ అట్టి త్రాగి వాహనం నడిపి పట్టుబడిన వాహనాదరులకు జరిమానాతో పా టు నాలుగు గంటల సమాజ సేవ చేయాలని ఆదేశించిచారు. శుక్రవారం ములు గు జిల్లా ఆస్పత్రి ఆవరణలో కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఏరి యా హాస్పిటల్‌లో ఉన్న ప్లాస్టిక్ కవర్స్, ఇతర పిచ్చి చెట్లు తొలగించి పరిశుభ్రంగా చేశారు. ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఇట్టి తాగి వాహనం నడిపే వారిని నిరోధించి రోడ్డు యాక్సిడెంట్స్ తగ్గించాలని, జరిమానా, కమ్యూనిటీ సర్వీస్ చేయించడం వల్ల వాహన దారులలో మార్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

కంపెనీవారు కొనుగోలు చేయడం లేదు

పోలీస్ స్టేషన్‌లో బాధిత రైతు పిర్యాదు

నవతెలంగాణ-మల్హర్ రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన అర్ని ప్రసాద్ అనే రైతు విన్ క్రాప్ సీడ్ మొక్కజొన్న మేల్, ఫిమేల్ హైబ్రిడ్ పంటను వేశాడు. పంట చేతికొచ్చింది కానీ కంపెనీ నిర్వాహకులు తీసుకోకపోవడంతో బాధిత రైతు విల విలలాడుతున్నాడు. కంపెనీ నిర్వాహకులు ఆర్ని ప్రసాద్ తో ఒప్పందం కుదిరించుకొని మొక్కజొన్న పంట వేయించారు. అయితే పంట చేతికి వచ్చిన సీడ్ కంపెనీ నిర్వాహకులు తీసుకోకపోవడం, చేన్లో నిల్వ ఉండడంతో ఆవులు, అడవి పందులు, కోతులు, చిలుకల బెడద తీవ్రం కావడం వల్ల కాపలా ఉండలేక తంటాలు పడుతున్నాడు. కంపెనీ నిర్వాహకులకు ఎన్నోసార్లు సమాచారం ఇచ్చినా ఇటువైపు రావడం లేదని, ఫోన్ చేసినా స్పందించడం లేదని బాధితుడు తెలిపారు. విసుగు చెందిన రైతు కొయ్యూర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. రైతు తెలిపిన వివరాల ప్రకారం తనకున్న మూడున్నర ఎకరాల్లో వెన్ క్రాప్ సీడ్ మొక్కజొన్న పంటను వేశాడు. పంట వేసిన తరువాత కంపెనీ ప్రతినిధులు 4 నెలల తర్వాత వచ్చి కొనుగోలు చేసుకుని తీసుకెళ్తామని ఒప్పందం కుదుర్చు కొని ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటికీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికే ఎకరానికి రూ.50 వేలు ఖర్చు వచ్చిందని, పంటను తీసుకొని వెళ్లకపోతే తాను తీవ్రంగా నష్టపోతానని రైతు ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై స్థానిక వ్యవసాయ అధికారులకు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలిపాడు. ఎవరూ స్పందించకపోవడంతో చివరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని, తనకు న్యా యం చేయాలని రైతు వేడుకుంటున్నాడు.

చిట్యాలలో సబ్ డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా పరిపాలన సౌలభ్యం కోసం ప్రజల అవసరాల కోసం ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండే విధంగా చిట్యాల మండల కేంద్రంలో సబ్ డివిజనల్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని టిడిపి అడహక్ కమిటీ భూపాలపల్లి జిల్లా సభ్యులు కోడెల భద్రయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పునర్విజన చట్టం ప్రకారం జిల్లాలను ఏర్పాటు చేసిన తర్వాత భూపాల్‌పల్లి జిల్లాలో సబ్ డివిజనల్ కార్యా లయాలను ఏర్పాటు చేయలేదన్నారు. డీఎస్పి, ఆర్డీవో, మున్సిఫ్ కోర్టుతోపాటు వివిధ శాఖలకు చెందిన సబ్ డివిజనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయాల న్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న పుడు చిట్యాల తాలూకా కేంద్రంగా ఉండి ప్రభుత్వ కార్యాలయాల పాలన జరిగేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభు త్వం చిట్యాల మండల కేంద్రం లో సబ్ కోర్టు ఆర్డిఓ పోలీస్ సబ్ డివిజనల్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల సబ్ డివిజనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మండల కేం ద్రం శివారులోని రామచంద్రపురంలో భవనాల ఏర్పాటు కు ప్రభుత్వ స్థలం ఉందన్నారు. చిట్యాలని కేంద్రంగా చేసుకొని మొగుళ్ళపల్లి, టేకు మట్ల, రేగొండ మండలాలు అతి సమీపంలో ఉండడంతో పరి పాలనకు అనువుగా ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవ తీసు కొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు దూడపాక సాంబయ్య, కొత్తూరి జయపాల్, గుమ్మడి శంకర్రావు, సామల సాంబయ్య, కుర్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల తలంబ్రాల కోసం నగదు అందజేత

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం కొరకు గణపురం వాస్తవ్యులు అయినా విశాఖపట్నంలో వెహికల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న తాళ్లపల్లి కిరణ్మయి రాజన్న దంపతులు ముత్యాల తలంబ్రాల కొరకు 10116 రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు శుక్రవారం అందజేశారు. ప్రతి సంవత్సరం నిర్వహించనున్న సీతారామ కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలను పంపిస్తానని తెలిపారు. గణపురం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు మేడిపల్లి ప్రమీల కొమరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాస్. శ్రీకాంత్. ఆలయ అభివృద్ధి కొరకు రూ.10116 ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-చిట్యాల

అప్పుల బాధతో ఇటీవల మృతి చెందిన మోత్యూరి కుమార్ కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి స్నేహితులు మానవత్వం చాటుకున్నారు.మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన మోత్యూరు కుమార్ అప్పుల బాధతో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న 2000-01 బ్యాచ్ 10వ తరగతి మిత్రులు శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర రాజు, ఆకుల సతీష్, తుమ్మ రమేష్, బోళ్ల రాజేందర్ ఆరెపల్లి రాజు, పుల్ల సతీష్ కంచర్ల అశోక్ రవీందర్ బుర్ర రమేష్ గౌడ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులందరికీ మాజీ జెడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ అందజేశారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. బడితేల రాజయ్య,మత్స్యశాఖ జిల్లా శాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు. చంద్రగిరి సంపత్,కాంగ్రెస్ నాయకులు నస్పూరి తిరుపతి,వేముల చంద్రమోహన్,చంద్రగిరి అశోక్,శనిగరం రాజయ్య.రాకేష్ పాల్గొన్నారు.

అటవీ సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం

నవతెలంగాణ - ములుగు



అటవీ సంరక్షణ వల్లే మానవ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ఎకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ కే సరిత ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అడవుల సంరక్షణ బాధ్యతగా తీసుకొని సంరక్షించాలన్నారు. కళాశాల ఎకో క్లబ్ కన్వీనర్, వ క్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే సరిత మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి నిర్దేశాలకు అనుగుణంగా ఈ భూగోళంలో 33 శాతం అటవీ సంపద ఉండాలి కాని ప్రస్తుతం 24 శాతం చేరిందన్నారు. ఇలాగే కొనసాగితే ఈ భూగోళానికి ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. పచ్చదనం- పరిశుభ్రత వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య మాట్లాడుతూ అటవీ సంపద విధ్వంసం వల్ల అనేక జీవ జాతులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే అనేక జీవులను మనం కేవలం జంతు ప్రదర్శనశాలలో మాత్రమే చూడడం అనేది ప్రమాదానికి సంకేతంగా చెప్పవచ్చాన్నారు. న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత మాట్లాడుతూ అటవీ సంరక్షణకై 1973లో ప్రారంభమైన చిప్కో ఉద్యమం అటవీ సంరక్షణలో ఒక మంచి పరిణామంగా తెలిపారు. ఈ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఇందులో భాగస్తులు కావాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు రంజిత్, శిరీష, మరియం, రబియా, సుచిత్ర, శ్రావ్య, శృతి, పునీత, యమునాకు బహుమతులను అందజేశారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్ కవిత, డాక్టర్ కే సరిత, డాక్టర్ పి నాగమణి, బి శిరీష, డాక్టర్ ఎం అనిల్ కుమార్, డాక్టర్ పి విజిత, డాక్టర్ శంకర్, డాక్టర్ పి ఉదయశ్రీ, ఆర్ తేజులత, టీ శ్రీను, మహమ్మద్ మౌలానా, టి అనిత, ఎస్ రమేష్, లక్ష్మి, ఐలయ్య, షరీఫా తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మహాదేవపూర్ బాలికల పాఠశాల విద్యార్థినులు ఎంపిక

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల నుండి బాలికల విభాగం నుండి 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంలో బద్దెల విష్ణు ప్రియ 9వ తరగతి, వసంత అనుజ్ఞ ఎనిమిదవ తరగతి, మాడిగ అక్షిత ఏడవ తరగతి, పెద్ది మధులత ఆరవ తరగతి మరియు బాలుర విభాగం నుండి సంగం అభిరాం ప్రసాద్ తొమ్మిదవ తరగతి, సుంకరి ప్రద్యున్ ఆరవ తరగతి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈనెల 23న హైదరాబాదులో గాడియం స్పోర్టపియా స్కూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి గురుసింగపూర్ణిమ శుక్రవారం తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి సరిత , ఉపాధ్యాయులు మధు,సుధారాణి,సరితా దేవి, హెూలీ పాషా, శ్రీనివాస్, వసుదప్రియ,వీరేశం,సమ్మయ్య, లీలారాణి,రజిత,ఫర్హానా కౌసర్ షాహదాబేగం, ప్రసూన, దీపిక,ఆంజనేయులు అభినందించారు.

ఏవైఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు శుక్రవారం తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అంబేద్కర్ వాదులంతా ఏకం కావాలని , అంబేద్కర్ కలలుగన్న రాజ్యం రావాలని పేర్కొన్నారు. ఏక గ్రీవంగా ఎన్నికైన మండల అధ్యక్షుడుగా జన్నె యుగేందర్, ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్,ఉపాధ్యక్షులు కనకం తిరుపతి, గుర్రం అశోక్,సహాయ కార్యదర్శిలు దాసారపు నరేష్,బోనగిరి తిరుపతి, ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, కోశాధికారి కట్కూరి రాజేందర్, ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు గుర్రపు రాజేందర్ , ఏవైఎస్ మాజీ అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్, గుర్రం రాజమౌళి, శీలపాక ప్రణీత్ కుమార్, మైదం మహేష్, దూడపాక సరోత్తం, పాముకుంట్ల చందర్,ముత్యాల సాంబయ్య, బొడ్డు ప్రభాకర్, అంబాల సాంబయ్య (అచ్చి) తదితరులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల నిరోధానికి కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున తగు చర్యలు చేపట్టాలని అన్నారు. తనిఖీ కేంద్రాల వద్ద నిఘా పెట్టాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తు న్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్క డైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే అంశాలను గుర్తించి వాటి మూలాలను అడ్డుకోగలిగితే మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించొ చ్చని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టికి వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలుపాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డీఎస్పీ, డీఎస్ఆర్‌బీ కిషోర్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్(నార్కోటిక్స్) సైదులు, ఎక్సైజ్, ప్రోబే షన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయశాఖ అధికారి సురేష్‌కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నులశాఖ అధికారి దుర్గేశ్వర్, ఎస్సీ వల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ వి ద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య ట్రైబల్ వెల్ఫేర్ డీడీ పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు పాల్గొన్నారు.

లంబాడీల ఆత్మ గౌరవంకోసం పోరుబాటకు సిద్ధం కావాలి

సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు శామల్ నాయక్

నవతెలంగాణ - ములుగు



తెలంగాణ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడడానికి గత కుటుంబ పాలనకు వ్యతిరేకంగా లంబాడీలు ఓటువేసి ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకున్న లంబా డిలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రి పదవి కేటాయించకుండా లంబా డీలను దగా చేసిందని సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పోరిక శామల్ నా యక్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి లంబాడి లకు మంత్రివర్గం లో స్థానం కల్పించి లంబాడీల ఆత్మ గౌరవం కాపాడాలని కోరారు. లేదంటే లంబాడీల ఆగ్రహానికి గురికావలసి వస్తుందని ఆత్మ గౌరవ పోరాటానికి లంబా డీలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ శంకర్ నాయక్, ముకులోత్ గోపి నాయక్, ఇస్లావత్ వెంకట్ నాయక్ , అజ్మీరా శ్రీధర్, అశోక్ నాయక్, అంగోత్ శామ్‌నాయక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో టైలర్ మృతి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన ఇస్మాయిల్(65) అనే టైలర్ (దర్జీ) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. గత సంవత్సరం ఆయన పెద్ద కొడుకు కూడా అనారోగ్యంతోనే మృతిచెందాడు. చిన్న కుమారుడు కూడా గతంలోనే మృతిచెందాడు. కుటుంబంలో ఆర్థిక సమస్యలతోనే కొడుకులు అనా రోగ్యంతో మృతిచెందారని మనోవేదనకు గురయ్యేవాడు. దీంతో ఆయన ఆరోగ్యం కూడా క్రమంగా క్షీణించింది. ఆయన చాలా ఇబ్బందుల్లోకి కూరుకుపోచి అనా రోగ్యం పాలై ఎంజీఎం హాస్పిటల్‌లో వైద్యం పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం ఆయన స్వగ్రామం కాటాపూర్ ఇస్లాం మత పద్ధతిలో ముస్లిం పెద్దలు దాహన సంస్కారాలు నిర్వహించారు. మృతుడి భార్య రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. టైలర్ ఇస్మాయిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు, ముస్లిం మైనార్టీ నాయకులు కోరుతున్నారు. కాగా గతంలో పండుగలు శుభకార్యాల సమయాల్లో వారికి చేతినిండా పని ఉండేది. తిండా మన్నా తీరిక ఉండేది కాదు. కాలక్రమేనా రెడీమేడ్ దుస్తుల రాకతో ఉపాధి లేక టైలర్లకు కష్టాలు ఎదురయ్యాయి. దీంతో ఇస్మాయిల్ కుటుంబం చాలా ఇబ్బం దుల్లో పడడం, ఆయన అనారోగ్యం పాలై మృతిచెందడం బాధాకరం అని స్థానికులు పేర్కొన్నారు.

ధరంసోత్ సుజాతకు అభినందనలు : మంత్రి

నవతెలంగాణ -మహదేవపూర్



మహాముత్తారం మహిళా మండల అధ్యక్షురాలుగా ధరంసోత్ సుజాత ఎంపికైన సందర్భంగా ఆమెను అభినందిస్తూ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహార శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభినందనలు తెలిపారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. మహాముత్తారం కాంగ్రెస్ నాయకులు సమ్మయ్య దుర్గయ్య సడవలి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతం.

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో మొదటి రోజు శుక్రవారం పదవ తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈవో అనురాధ తెలిపారు. పదో తరగతి తెలుగు పరీక్షకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 114 మందికి 114 మంది, కారుణ్య జ్యోతి పాఠశాలలో 240 మంది విద్యార్థులకు 240 మంది విద్యార్థులు 100కు 100 శాతం హాజరయ్యాంన్నారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై వి.గోవర్ధన్ పర్యవేక్షణలో ప్రజలు గుంపులుగుంపులుగా లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పోలీస్ శాఖ సిబ్బంది చదరగొడుతూ ప్రశాంతంగా జరిగే విధంగా చూశారు.

మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి: సీఐ సర్వయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళలకు చేయూత వరం లాంటిదని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సర్వయ్య అన్నాడు. శుక్రవారం జంగిలిగొండలో చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రారంభించిన కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గుండెలరాజు సారథ్యంలో చామకూరి సాగర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సీఐ సర్వయ్య మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళ పాత్ర కీలకన్నారు. పురుషాధిక్య ప్రపంచంలో మహిళ తన ప్రాముఖ్యతను చాటుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. మహిళలు ఈకుట్టు మిషన్ శిక్షణ ద్వారా ఆర్థికంగా వృద్ధిచెందడమే కాకుండా కుటుంబానికి ఆసరాగా నిలిచి ఆత్మగౌరవంతో బతుకుతారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి దేవరం ప్రకాశ్ రెడ్డి మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపికారెడ్డి, శంతన్ రామరాజు, లోకేష్, పంజాల సురేష్, మట్టిగజం వీరేశ్, భూం హరీష్, పైండ్ల మధు, గోల్కొండ సతీష్, చామకూరి యాసీన్, గోల్కొండ శ్రీకాంత్, కోయ్యాల అనిల్, పెరుమండ్ల ప్రతాప్, కొమ్మరాజుల భరత్, పైండ్ల రాధాకృష్ణ, పంజాల సందీప్, పోతుగంటి రమణాచారి, ఇరుగు ప్రభాస్, కుంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్

పెద్దమోరి అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

● సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్

నవతెలంగాణ-వరంగల్



పెద్దమోరి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు అరూరి కుమార్ అన్నారు. వరంగల్ 29వ డివిజన్ పాపాయిపేట రామన్నపేట ప్రాంతంలో జరుగు తున్న పెద్ద మోరి అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో ఇటీవల స్థల వివాదం రావడంతో పనులు నిలిపివేసినట్టు పత్రిక ముఖంగా వార్త రావడంపై స్పందించి. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటి సర్వే టీం అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పర్యటించి పరి శీలించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, 29వ డివిజన్ బాధ్యులు అరూరి కుమార్ మాట్లాడుతూ ఈ మోరి పనులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి తక్షణమే పరిష్కరించి. పనులు పూర్తయ్యేలా చూడాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్య క్రమంలో సీపీఐ (ఎం) నాయకులు బి.వీరస్వామి, పులి మాటి శివ, కుమార్, సరిత, సక్కుబాయి, రాజమ్మ, కుమార్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● సీఐటీయూ పారిశుద్ధ్య కార్మికుల మండల అధ్యక్షులు ఎస్‌కే.ఉస్మాన్ పాషా

నవతెలంగాణ-ఖానాపురం



తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో ఉదయం 11 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి సమావేశానికి మండల స్థాయి నుండి అధిక సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 25వ తేదీ వరకు పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు మంజూరు కానీ ఎడల, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పనులను నిలుపువేసి సమ్మెకు సైరన్ మోగిస్తామని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంగళ శ్రీను, మండల మహిళా అధ్యక్షురాలు కొండూరు వెంకటమ్మ, కార్యదర్శి భిక్షపతి, ఎ.విజయ్ కుమార్, జాటోతు రమేష్, మోహన్, ప్రసన్న, పార్వతిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

గ్రామాలలో నీటి ఎద్దటి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

● జిల్లా పంచాయతీ అధికారి కల్పన

నవతెలంగాణ-ఖానాపురం



గ్రామాలలో మంచినీటి సరఫరా సమస్యలు పరిష్కరించి, వేసవిలో ప్రజలకు నీటి ఎద్దటి తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంతో పాటు, రాగంపేట, రంగాపురం గ్రామాలను శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. వేసవి కాలంలో గ్రామ ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా సజావుగా మంచినీటి సరఫరా చేపట్టాలన్నారు. మంచినీటి సరఫరాలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ రాజు, పంచాయతీ కార్యదర్శులు సట్ల సుప్రజ, మాలతి, అబేద బేగంలతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళన పాటల సీడీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈ నెల 23న హనుమకొండలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మే ళన పాటల సీడీని శుక్రవారం ఏఎస్ఎం కాలేజీ రోడ్డులోని రోటరీ క్లబ్ లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి సారంపల్లి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 23న హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శులు ఈసంపల్లి బాబు, టి.ఉప్పలయ్య, రాగుల రమేష్, మేరుగు అశోక్ మాజీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మాజీ జిల్లా కార్యదర్శులు జి.గంగాధర్, బీరెడ్డి సాంబశివ, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బోగి సురేష్, ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గడ్డం రవి, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జామాల్ పురం గ్రామ శాఖ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ కోరారు. మండల కేంద్రం లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.4 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. దీనిలో కనీసం 60 నుండి 80 శాతం సబ్సిడీ కూడా అందిస్తోందని చెప్పారు. ఆసక్తి గల యువకులు ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ





పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతవరణంలో ప్రారంభమయ్యాయని, విద్యార్థులు ఉత్సాహంగా పరీక్ష రాశారని మరిపెడ ఎంఈవో అనితా దేవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 5 సెంటర్లలో మొత్తం 846మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే గైర్హాజరయ్యారని, 99శాతం విద్యార్థులు తొలి పరీక్షలకు హాజరైనట్లు ఆమె స్పష్టం చేశారు.

గూడూరు:

మండల కేంద్రంలో శుక్రవారం నుండి ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 150/150, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 200/200 ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల 160/160 మొత్తం విద్యార్థులు 510/510 వంద శాతం హాజరయ్యారు. ప్రశాంత వాతావరణం మధ్య పరీక్షలు కొనసాగాయి. పరీక్ష కేంద్రాలను సీఐ సూర్యప్రకాష్, ఎస్సై గిరిధర్‌రెడ్డిలు పరిశీలించారు.

గార్ల:

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పదవతరగతి మొదటి రోజున జరిగిన తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈ వో మంకిడి వీరభద్రరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 131 మందికి గాను 131 మంది విద్యార్థులు, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 160 మందికి గాను 158 మంది హాజరు కాగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు పేర్కొన్నారు.కాగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాన్ని ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా పరీక్షించారు. విద్యార్థులు మాస్ కాపింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బ్యాంకు ఖాతాదారునికి ప్రమాద బీమా చెక్కును గాయత్రి బ్యాంక్ హనుమకొండ శాఖ ఖాతాదారుడు అయిన వడ్డేపల్లి సాయి తేజ ప్రమాదవశాత్తు మరణించగా మృతుడిది గాయత్రీ కోఆపరేటివ్ బ్యాంక్ అర్బన్‌లో ఖాతాదారుడు అయినందున గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ప్రమాద బీమా సౌకర్యం ద్వారా అతని తండ్రి అయిన వడ్డేపల్లి రమేష్‌కు రూ. లక్ష ప్రమాద బీమా చెక్కును తొర్రూర్ పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఆఫీసర్స్ టి.అలేఖ్య, ఎస్.శ్రీకాంత్, ఎ.రంజిత్ సిబ్బంది పాల్గొన్నారు.

ధానునాయక్ వర్ధంతి

నవతెలంగాణ-మరిపెడ



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ జాటోత్ ధాను నాయక్ 76వ వర్ధంతిని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని గుండె పుడి తండాలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధాను నాయక్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు డి.రమేష్ నాయక్, జి.శంకర్‌నాయక్, బి.రాజ్‌కుమార్, పి.బసు, బి.అశోక్, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

నవతెలంగాణ-పర్వతగిరి



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ గోపనపల్లి గ్రామశాఖ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున అన్నారు. గ్రామంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన గ్రామ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి సుమారు రూ.1లక్ష 12వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ యూత్ నాయకులు, బూత్ కన్వీనర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకేరు వాగును నమ్ముకొని జీవనం సాగించే కుటుంబాలను ఆదుకోవాలి

● జన సమితి పార్టీ వర్ధన్నపేట డివిజన్ ఇన్‌ఛార్జ్ ఎలిశాల రాజేష్

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఆకేరు వాగును నమ్ముకొని జీవనం సాగించే కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ఎలిశాల రాజేష్ విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నో ఏండ్ల నుండి ఇదే ఆకేరు వాగును నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారు ఇప్పుడు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ బతుకుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు ఈఆకేరు పరివాహక ప్రాంత ప్రజల గురించి ఆలోచించి త్వరితగతిన ఉపాధి అవకాశాలను కల్పించాలని లేని ఎడల అట్టి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆయన కోరారు.

వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో శ్రవన్ శాస్త్రికి ఆహ్వానం

నవతెలంగాణ-నెక్కొండ



ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వాస్తు జ్యోతిష పండితుల ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 23న జరిగే జాతీయస్థాయి వైదిక జ్యోతిష్య సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన ప్రముఖ జ్యోతిష్య, వాస్తు పండితులు శ్రవన్ శాస్త్రి బూరుగుపల్లికి ఆహ్వానం అందింది. విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ంవిజయవాడలో నిర్వహించనున్న వైదిక జ్యోతిష్య సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుండి ఎంపిక చేసిన వాస్తు సిద్ధాంతులు, జ్యోతిష్య పండితులను ఆహ్వానించగా వారిలో తనకు చోటు దక్కడం సంతోషంగా ఉందని శ్రవణ్ శాస్త్రి శుక్రవారం తెలిపారు.

క్రైస్తవ హక్కుల సమితి జిల్లా అధ్యక్షునిగా రాజు నియామకం

నవతెలంగాణ-కాశిబుగ్గ



క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా పాస్టర్స్ అండ్ లీడర్స్ సదస్సును శుక్రవారం ఎల్బీనగర్ లోని రోజ్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా సింగారపు రాజును నియమించారు. హనుమకొండ జిల్లా అయినవోలు మండలం వనమాల కనపర్తి గ్రామానికి చెందిన సింగారపు రాజు క్రైస్తవుల హక్కుల రక్షణకు చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు సమితి నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జూపాక యాకోబు, ఉమ్మడి వరంగల్ అధ్యక్షుడు సుధాకర్ పాల్, జిల్లా ఇన్‌ఛార్జ్ పెండ్యాల విలియం కేరి, పాస్టర్ జోసెఫ్, వరంగల్ క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ జన్ను ఇర్మియా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో అక్రమ అరెస్టులను ఖండించాలి

నవతెలంగాణ-గార్ల:

రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులను విచక్షణారహితంగా కొడుతూ అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి మునగాల మహేష్ కుమార్ ఖండించారు.

కార్గో ద్వారా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

● ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి

● చిలువేరు సమ్మయ్యగౌడ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం జరుగుతుండగా ఈ కార్యక్రమానికి వెళ్లలేని భక్తుల కోసం స్వామివారి కల్యాణ తలంబ్రాలను టీజీఎస్ ఆర్టీసీ కార్గో సేవల ద్వారా బుక్ చేసుకుని, వాటిని పొందవచ్చని కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం కేసముద్రంలో స్వామివారి కల్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ లోని కార్గో కార్యాలయంలో ముందస్తుగా భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం రూ.151 చెల్లించి బుక్ చేసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీలోని, మండల కేంద్రంలోని ప్రజలందరూ ఆసీతారాముల కరుణాకటాక్షాలు పొందాలని ఈసదవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాల కోసం కేసముద్రం కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సెల్ నెం 9154298968, కార్గో ఆఫీస్ నెంబర్ 9100477150, కేసముద్రం 9121444477 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఎస్సారెస్పీ జలాలను వట్టివాగులోకి వదలాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం ఉప్పరపల్లి, అర్పణపల్లి గ్రామాల మధ్యలో ఉండబడిన వట్టి వాగు ఎండిపోయినందున రైతుల పంటలు ఎండిపోవుచున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సారెస్పీ జలాలను అట్టి వాగులోకి విడుదల చేసి రైతుల పంటలు కాపాడాలని కోరుతూ టీఆర్ఎస్, ఎంసీపీఐయూ పార్టీల పోరాట ఫలితమే జలాలు విడుదల కావడం జరిగిందని, వట్టివాగులోకి వచ్చిన జలాలను పరిశీలించిన ఉప్పరపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏలబోయిన సారయ్య ఎంసీపీఐయూ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్నలు అన్నారు. ఇట్టి జలాలు రైతుల పంటలతోపాటు వేసవికాలం మొత్తం పశుపక్షాదులకు ఇట్టి జలాలు ఉపయోగపడతాయన్నారు. వట్టివాగులోకి జలాలను పరిశీలించడానికి వచ్చినవారిలో కంకల కుమారస్వామి, అంకిరెడ్డి యాకయ్య, గూడూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం చేసిన వ్యక్తిపై పోక్సో చట్టం కేసు నమోదు

నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూర్ డివిజన్ పరిధిలోని నర్సింహులపేట మండలం లోని ఒక గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిపై అతనికి సహకరించిన బాలిక తల్లి అయిన నిందితురాలిపై, బాలిక కు అబార్షన్ చేసిన తొర్రూరు పట్టణంలోని అమ్మ హాస్పిటల్ యాజమాన్యంపై పోక్సో చట్టం కేసు నమోదు చేసినట్లు శుక్రవారం రాత్రి ఎస్సై జి.ఉపేందర్ మీడియాకు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

నవతెలంగాణ-నల్లబెల్లి

అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని స్థాయిలో ఉన్న ఉన్న బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. చెక్కులను పొందిన బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలలో పేదవారి కష్టాలలో పాలుపంచుకుంటూ ఆర్థిక సాయం చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మాలోతు మోహన్, గ్రామ పతి అధ్యక్షుడు బత్తిని మహేష్, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రికి అభినందనలు

నవతెలంగాణ-మహబూబాబాద్

బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసినందుకు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక పక్షాన ముఖ్యమంత్రికి, మంత్రులకు, ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు బీసీ కులాల ఐక్యవేదిక పేర్కొంది. జిల్లా కేంద్రంలోని హస్తినాపూరి కాలనీలో శుక్ర వారం సీనియర్ అడ్వకేట్ కొండ బత్తుల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకుల తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పుల్లూరు కృష్ణయ్య, గంధసిరి ఉప్పలయ్య, కేదాసు మనస్వినిలతోపాటు, వివిధ బీసీ కుల సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు గుంజే హనుమంతు వడ్డెర, ముల్క కృష్ణమూర్తి పద్మశాలి, డాక్టర్ నవీన్ గౌడ్, జొన్నాయి కోడే శోభారాణి, మున్నూరు కాపు, ఆవుల సీతయ్య మున్నూరు కాపు, షేక్ మీరా సాహెబ్, కంభంపాటి విజయ్ గౌడ్, దుగ్గి రవి రజక, గొల్ల గోపు నాగరాజు యాదవ్, రమేష్ నాయి బ్రాహ్మణ, వంగా వెంకటరమణగౌడ్, నున్న సుమన్ గాండ్ల, నల్లబెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూర్

తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మార్చి 25న జరగనున్న వీటిని జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. తొర్రూర్‌లోని అన్నారం రోడ్డులో భవన నిర్మాణ కార్మికులతో శుక్రవారం పోస్టర్స్ ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఎంపిక చేసిన ప్రతినిధులతో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని రవి తెలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు సెగ్గం వెంకన్న, బీసు, యాకయ్య, కొమరయ్య, రమేష్, వెంకన్న, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ



తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల, మున్సిపల్ కార్మికుల రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రెడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కొత్తగూడ, గంగారం మండలాలకు సంబంధించిన తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మికుల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ వెంకన్న, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ 27వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు ఆదర్శ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం, ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సంఘాల విలీన సభను గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు ఐఎఫ్‌టూ ఏరియా నాయకులు పసునూరి, మండల అధ్యక్షులు కల్తీ రమణయ్య, రాజమల్లు, ఐలబోయిన నరేష్, బానోతు మోహన్, వెంకన్న, గట్టి సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి రూ.2.5 కోట్ల నిధులు.

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ద్వారా 2.5 కోట్ల నిధులు కేటాయించినట్లు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్ అన్నారు. శుక్రవారం బీజేపీ గూడూరు మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సురేందర్ మాట్లాడుతూ గూడూరు మండల 39 గ్రామపంచాయతీలకు అంతర్గత రోడ్ల అభివృద్ధి కోసం నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం ద్వారా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.రెండు కోట్ల యాభై లక్షల నిధులతో ఆయా గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మాణానికి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గుండబోయిన మల్లేష్ యాదవ్, చలుపూరి శ్రీశైలం, బత్తుల లక్ష్మణ్, కోరే అనిల్, పాండవుల మల్లయ్య, చల్ పూరి రాజు, బురుగు సాయికుమార్, యశ్వంత్, దేవ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గూడూరు



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ 42శాతం అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు, ఎస్సీ రిజర్వేషన్ చట్ట భద్రత కల్పించినందుకు కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టె వెంకన్న ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మలు, జిల్లా నాయకులు బుడిగే సతీష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా సహాయ కార్యదర్శి అగ్రేమ్ వీరస్వామి, పట్టణ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, మండల నాయకులు పూజారి శంకర్, రసూల్, చీకటి శ్రీనివాస్, మంగీలాల్, బాలు నాయక్, ఎలమందల శ్రీను, సుర గంగయ్య శ్రీను, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు అజ్మీర మాలు నాయక్, పట్టణ యూత్ అధ్యక్షులు వల్లపు నాగరాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.